


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 25 Vol.No : 25 | సంచిక : 129 Issue No : 129 | ది. 22-8-2026 Date : 22-8-2026 | శనివారం Saturday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-

## టీడీపీకి మరో గవర్నర్ పదవి
## మాజీ స్పీకర్ యనమల కే ఛాన్స్..!?



**న్యూఢిల్లీ, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం కొనసాగుతోంది. బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం ప్రకటించిన పార్టీ నేతలు.. ఇప్పుడు కేంద్ర మంత్రివర్గ ప్రక్షాళన తో పాటుగా కొత్త గవర్నర్ల నియామకం పైన తాజా గా కసరత్తు చేస్తున్నారు. అయిదు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం పైన పలు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు పదవులు కేటాయిస్తున్నారు. టీడీపీకి మరో గవర్నర్ పదవి దాదాపు ఖాయమైంది. ఈ పదవి మాజీ స్పీకర్ కు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కేంద్రం కొత్త గవర్నర్ల నియామకం పైన కసరత్తు చేస్తోంది. పార్టీ జాతీయ కార్యవర్గం ప్రకటన పూర్తి చేసారు. మంత్రివర్గ ప్రక్షాళన పైన కసరత్తు జరుగుతోంది. అయిదు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించాల్సి ఉంది. అందులో భాగంగా రెండు పదవులు మిత్రపక్షాలకు ఇవ్వాలని కేంద్రం డిసైడ్ అయింది. టీడీపీకి మరో గవర్నర్ పదవి దక్కనుంది. ఇప్పటికే టీడీపీ నుంచి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా అవకాశం దక్కించుకున్నారు. దీంతో.. ఇప్పుడు రెండో పదవి టీడీపీకి దక్కటం దాదాపు ఖాయమైంది. గవర్నర్ పదవి టీడీపీ నుంచి దక్కించుకొనేదెవరనే చర్చ మొదలైంది. అయితే, సామాజిక – ప్రాంతీయ సమీకరణాలతో పాటుగా అనుభవం పరిగణలోకి తీసుకొని అశోక్ గజపతి రాజుకు అవకాశం కల్పించారు. ఇప్పుడు పార్టీ నుంచి మరో గవర్నర్ గా సీనియర్ నేతలు.. మాజీ మంత్రులుగా పని చేసి.. స్పీకర్ గా వ్యవహరించిన ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయని పార్టీ నేతల సమాచారం. గవర్నర్ గా ముగ్గురి పేర్లు పరిశీలన తాజాగా ఎమ్మెల్సీల నియామకంలోనూ ఎస్సీ– బీసీ (మహిళ) వర్గాలకు కేటాయించారు.

# విశ్వసనీయ వార్తలతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

- జెన్ జీ పై సోషల్ మీడియా ప్రభావం అదికంగా ఉన్న నేపథ్యంలో యువతకు వాస్తవ, విశ్వసనీయ సమాచారాన్ని అందించాలి
- సంచలనాత్మకత, వైరల్ కంటెంట్ కంటే విశ్వసనీయత, నైతిక ప్రమాణాలకు మీడియా ప్రాధాన్యం ఇవ్వాలి
- ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా




**హైదరాబాద్, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** డిజిటల్ యుగంలో వేగం కంటే వార్తలో వాస్తవికత, నిష్పక్షపాతం , విశ్వసనీయతే అత్యంత ముఖ్యమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. "ముందు నిజ నిర్ధారణ చేయాలి.. ఆ తర్వాతే వార్తను ప్రసారం చేయాలి" అని ఆయన జర్నలిస్టులకు సూచించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం బంజారాహిల్స్ తాజ్ కృష్ణ లో నిర్వహిస్తున్న లిఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ తొలి జాతీయ సదస్సును గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధులు జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం మాత్రమే కాదని, సమాజానికి కళ్లు, చెవులు, ప్రజల గొంతుక అని గవర్నర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సామాజిక భద్రత, వృత్తిపరమైన అభివృద్ధికి ఫెడరేషన్ దోహదపడాలని ఆకాంక్షించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు జర్నలిజానికి కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని, అదే సమయంలో డీప్‌ఫేక్స్, ఏఐ రూపొందించిన వీడియోలు, తప్పుడు సమాచారంతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల బాధ్యత మరింత పెరిగిందన్నారు.సోషల్ మీడియా ప్రభావంతో జెన్––జీ ఆలోచనా విధానం మారుతోంది –– యువతకు వాస్తవ, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అన్నారు. వేగం కంటే వాస్తవ నిర్ధారణ ముఖ్యం అని పేర్కొన్న గవర్నర్ సోషల్ మీడియా ట్రెండ్స్, ఫేక్ న్యూస్‌కు లోనుకాకుండా ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా వార్తలు అందించాలనీ జర్నలిస్టులను కోరారు. సంచలనాత్మకత, వైరల్ కంటెంట్ కంటే విశ్వసనీయత, నైతిక ప్రమాణాలకు మీడియా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఫేక్ న్యూస్‌ను ఎదుర్కొనేందుకు డిజిటల్ లిటరసీ, ఏఐ లిటరసీ, ఫ్యాక్ట్ చెకింగ్ వంటి అంశాలపై ఫెడరేషన్ అవగాహన పెంచాలని సూచించారు. తప్పుడు సమాచారాన్ని అరికట్టడం ప్రభుత్వం ఒక్కదాని బాధ్యత మాత్రమే కాదని, మీడియా, సాంకేతిక సంస్థలు, పౌరులందరి సమష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. 'నశా ముక్త్ భారత్', 'టీబీ ముక్త్ భారత్' వంటి జాతీయ కార్యక్రమాలను ప్రజా ఉద్యమాలుగా మలచడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. తమ రచనలు, వార్తా సంస్థలు, డిజిటల్ వేదికల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జర్నలిస్టులను కోరారు. ఫెడరేషన్ రాజకీయాలకు అతీతంగా సమ్మిళిత, ప్రజాస్వామ్య వేదికగా ఎదగాలని గవర్నర్ ఆకాంక్షించారు. జాతీయ సదస్సు భారతీయ జర్నలిజాన్ని మరింత బలోపేతం చేసి, విశ్వసనీయంగా, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా తీర్చిదిద్దే దిశగా దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వి. రమేష్, 'ద హిందూ' గ్రూప్ పబ్లిషింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్. రామ్, ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ అధ్యక్షుడు గౌతమ్ లాహిరీ, తదితరులు పాల్గొన్నారు

## రైతుల త్యాగాలతోనే రాజధానిగా అమరావతి

---మంత్రి పొంగూరు నారాయణ

- తుళ్లూరులో వైభవంగా శివాలయ పునః నిర్మాణ శంకుస్థాపన -- హాజరైన మంత్రి నారాయణ
- అమరావతిలో వేగవంతంగా రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి పనులు
- 15 రోజుల్లో సీడ్ యాక్సెస్ రోడ్డు -- నేషనల్ హైవే ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభం
- స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..మంత్రి పొంగూరు నారాయణ



**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** అమరావతి పరిధిలోని తుళ్లూరులో వందల ఏళ్ల నాటి శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ బాల కోటేశ్వర స్వామివార్ల ఆలయ పునః నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాశస్త్యం ఉన్న ఈ తుళ్లూరు శివాలయం నుంచే నాటి రాజధాని రైతులు తమ హక్కుల కోసం న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్రను ప్రారంభించి విజయం సాధించారని గుర్తుచేస్తూ, ల్యాండ్ పూలింగ్‌లో తుళ్లూరు రైతుల సహకారం, వారి గొప్ప త్యాగాల వల్లనే అమరావతి తిరిగి రాజధాని అయిందని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేస్తూ, ప్రస్తుతం స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై దృష్టి పెట్టడంతో పాటు రాబోయే 15 రోజుల్లో సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవేకి కలిపే మూడో విడత ఎలివేటెడ్ కారిడార్ పనులను ప్రారంభిస్తామని, ప్రతి నెలా ప్రాజెక్టుల వారీగా భవనాలు పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

# జగన్ కు ఘన స్వాగతం



**హైదరాబాద్,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** చాలాకాలం తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు హైదరాబాద్‌లో అడుగు పెట్టారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు కుమారుడి వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం తర్వాత ఆయన హైదరాబాద్‌లో ఓ వివాహ వేడుకకు హాజరుకావడం ఇదే మొదటిసారి.వైఎస్ జగన్ ప్రభుత్వంలో పీఎస్ఆర్ ఆంజనేయులు కీలక బాధ్యతలను నిర్వర్తించారు. ఇంటెలిజెన్స్ విభాగం డీజీగా ఆయన అందించిన సేవలు అప్పట్లో చర్చనీయాంశం అయ్యాయి. జగన్ కు అత్యంత నమ్మకస్తుడిగా, సమర్థుడైన అధికారిగా గుర్తింపు పొందిన పీఎస్ఆర్ ఆంజనేయులు, ఆయన కుటుంబంతో జగన్‌కు ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం కారణంగానే ఆయన ఈ వివాహ వేడుకకు ప్రత్యేకంగా హాజరు కావాల్సి వచ్చింది. ఈ ఉదయం 10 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరిన ఆయన 11 గంటలకు బేగంపేట్ లో ల్యాండ్ అయ్యారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నెక్లెస్ రోడ్ జలవిహార్ కు చేరుకున్నారు. దారి పొడవునా అభిమానులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. వందలాది మంది వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోలాహలంతో ఈ మార్గం మొత్తం నిండిపోయింది. వారందరికీ అభివాదం చేస్తూ కదిలారు జగన్. జలవిహార్ వద్ద పీఎస్ఆర్ ఆంజనేయులు, ఆయన కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి జగన్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరుల వద్దకు వెళ్లి అక్షింతలు వేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు. 12:05 నిమిషాల వరకు అక్కడే గడిపారు. ఆ తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సమావేశమయ్యారు. సమావేశంలో టిఆర్ఎస్ స్టేట్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం బెంగళూరుకు తిరుగుముఖం పట్టారు. బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల అనంతరం వైఎస్ జగన్ ఎక్కువగా తాడేపల్లి, బెంగళూరు, పులివెందులలో గడుపుతున్నారు. పార్టీ శ్రేణులతో సమీక్షలు, భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెట్టిన ఆయన, చాలారోజుల తర్వాత హైదరాబాద్‌లో ఒకే వేదికపై పాత మిత్రులను, అధికారులను కలుసుకున్నారు. ఈ వేడుకలో జగన్‌తో ఫోటోలు దిగేందుకు పలువురు అతిథులు ఆసక్తి చూపించారు. కాగా జగన్ కు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున భారీ ఫ్లెక్సీలతో ఘన స్వాగతం పలకడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## రేపు కేరళం రాష్ట్రానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
### వైద్యుల సూచన మేరకు భుజానికి ఆయుర్వేద థెరపీ



**విజయవాడ, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం కేరళం రాష్ట్రానికి వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడి భుజం రొటేటర్ కఫ్ గాయానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఆయన, వైద్యుల సూచన మేరకు తదుపరి చికిత్సలో భాగంగా ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. శస్త్ర చికిత్స అనంతరం వైద్యులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. కొంతకాలం బహిరంగ కార్యక్రమాలు , విధులకి దూరంగా ఉండాలని వైద్యులు సూచించారు. పాలనా బాధ్యతల దృష్ట్యా వారం రోజుల్లోనే పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు. ముందస్తుగా ఖరారైన ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం, వరుసగా శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలను నిర్వహించడం చేశారు. ఈ క్రమంలో శస్త్ర చికిత్స చేసిన భుజం భాగంలో వాపు పెరగడంతోపాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చింది. ప్రస్తుతం వైద్యుల సలహా మేరకు భుజం పూర్తిస్థాయిలో కోలుకునేందుకు కేరళంలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు.

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను: నారా లోకేశ

- విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన
- ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలేకపోతున్నానని వ్యాఖ్య



**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం.. సీనియర్ నటి 'షావుకారు' జానకి కన్నుమూత!



**చెన్నై, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటి, పద్మశ్రీ పురస్కార గ్రహీత షావుకారు జానకి (94) చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.వయోభారంతో పాటు గత కొంతకాలంగా తీవ్ర శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆరోగ్యం క్షీణించడంతో కన్నుమూశారు. ఆమె మృతితో దక్షిణాది సినీ లోకం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. జానకి మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 1931 డిసెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో జానికి జన్మించారు. తొలుత ఆమె రేడియో ఆర్టిస్ట్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. 1950లో దర్శకుడు ఎల్.వి. ప్రసాద్ తెరకెక్కించిన క్లాసిక్ హిట్'షావుకారు' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. ఆ మొదటి సినిమాతోనే అద్భుతమైన నటనను కనబరిచి, ఇంటింటా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా తన ఇంటి పేరుగా 'షావుకారు' జానకిగా స్థిరపడిపోయారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో దాదాపు 450కు పైగా చిత్రాల్లో నటించి మెప్పించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, శివాజీ గణేషన్, ఎంజీఆర్, రాజ్ కుమార్ వంటి మహానటుల సరసన కథానాయకిగా అలరించారు. కేవలం కథానాయికగానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్య నటిగా, విలక్షణమైన పాత్రల్లో నటించి మెప్పించారు. దేవదాసు', 'కన్యాశుల్కం', 'మంచి మనసులు', 'సంసారం' వంటి అనేక చిరస్మరణీయ చిత్రాలు ఆమె నటనా విశ్వరూపానికి నిదర్శనాలు. చిత్రసీమకు ఆమె చేసిన విశేష సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను 2022లో 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించగా, అనేక రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు, ఫిలింఫేర్ జీవన సాఫల్య పురస్కారాలు ఆమెను వరించాయి. జానకి భర్త పేరు దివింగత శంకరమంచి శ్రీనివాస రావు, ఆమెకు ముగ్గురు పిల్లలు యజ్ఞ ప్రభ కోటి, వెంకటరమణ శంకరమంచి, సచి రావు. నలుగురు మనవరాళ్లు కాగా నలుగురు మునిమనవరాళ్లు ఉన్నారు. ఆమె మృతిపట్ల సినీ, రాజకీయ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఒక మాతృమూర్తిలా, ఒక దిగ్గజ నటిగా భారతీయ సినిమాపై ఆమె వేసిన ముద్ర ఎప్పటికీ చెరిగిపోనిది.

# 5.25 ఎకరాల విలువ1386 కోట్లు


- సర్కారు దూరదృష్టి, రాయదుర్గంలో భూముల ధర రికార్డు బ్రేక్
- ప్లాట్ పీ1కు ఎకరాకు రూ.264 కోట్ల భారీ ధర
- ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోనే అత్యధిక ధర ఇది




**హైదరాబాద్,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** రాయదుర్గంలోని భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన ఈ–వేలంలో ప్లాట్ నంబర్ పీ1 ఎకరా రూ.264 కోట్ల రికార్డు ధర పలికింది. హైదరాబాద్‌లో ఇప్పటివరకు ప్రభుత్వ సంస్థ నిర్వహించిన భూముల వేలంలో ఇదే అత్యధిక ధరగా నిలిచింది. మొత్తం 5.25 ఎకరాల భూమి విక్రయం ద్వారా టీజీఐఐసీకి రూ.1,386 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గంలోని పీ1 ప్లాట్‌కు ఎకరాకు రూ.175 కోట్ల రిజర్వ్ ధర నిర్ణయించారు. అయితే, పోటాపోటీగా సాగిన వేలంలో చివరకు ఎకరాకు రూ.264 కోట్ల ధర పలికింది. ఇది రిజర్వ్ ధర కంటే దాదాపు 51 శాతం అధికమని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌పై ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు, జాతీయ స్థాయి డెవలపర్ల విశ్వాసం ఎంతగా పెరిగిందో ఈ వేలం ఫలితం స్పష్టం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. రాయదు–ర్గంలో భూముల విలువ వేగంగా పెరుగుతున్నదానికి ఈ వేలం మరో ఉదాహరణగా నిలిచిందని స్పష్టం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో టీజీఐఐసీ గత మేలో నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ.237 కోట్లు పలికింది. కేవలం మూడు నెలల్లోనే ఆ రికార్డును అధిగమిస్తూ ఇప్పుడు పీ1 ప్లాట్‌కు ఎకరాకు రూ.264 కోట్ల ధర రావడం విశేషం. హైదరాబాద్‌లోని కీలక వ్యాపార ప్రాంతాలు, మౌలిక సదుపాయాలపై పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరుగుతున్నదానికి ఇది నిదర్శనమని భావిస్తున్నారు. ఎంఎస్‌టీసీ ఈ–ఆక్షన్ వేదిక ద్వారా పూర్తి పారదర్శకంగా వేలం నిర్వహించారు. ప్రముఖ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ జేఎల్ఎల్ ప్రత్యేక ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా వ్యవహరించింది. జాతీయ స్థాయి ప్రముఖ డెవలపర్లు పోటీలో పాల్గొనడంతో వేలం అత్యంత పోటీతత్వంతో సాగింది. ఈ సందర్భంగా టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. శశాంక ఐఏఎస్ మాట్లాడుతూ.. పీ1 ప్లాట్ వేలం విజయవంతం కావడం తెలంగాణ భవిష్యత్తుపై డెవలపర్‌లకున్న విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇది కేవలం భూమికి మంచి ధర రావడం మాత్రమే కాదని, పారదర్శకత, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్న తెలంగాణ అభివృద్ధి విధానానికి లభించిన గుర్తింపు అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి వ్యాపార, పెట్టుబడుల కేంద్రంగా వేగంగా ఎదుగుతున్నదని ఈ వేలం మరోసారి నిరూపించిందన్నారు. ఈ విజయానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అందిస్తున్న దూరదృష్టితో కూడిన నాయకత్వమే కారణమని టీజీఐఐసీ కృతజ్ఞతలు తెలిపింది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొంది. ఈ ఫలితాలతో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి పెట్టుబడి కేంద్రాల సరసన మరింత బలంగా నిలిచిందని తెలిపింది.

# 629 ఏఈఈ పోస్టులకు 1.05 లక్షల అభ్యర్థులు

- పారదర్శకంగా ఏఈఈల నియామక పరీక్షలు
- 23 నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్షలు
- ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి



**విజయవాడ, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ఈ నెల 23 నుంచి 27 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. పరీక్షలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు రోజుకు రెండు షిఫ్టుల్లో జరుగుతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. అభ్యర్థులు ఒరిజినల్ హాల్‌టికెట్ తో పాటు ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఫేస్ వెరిఫికేషన్, మెటల్ డిటెక్టర్‌తో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలు, కాగితాలు అనుమతించబోమన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ దళారులు చేసే ప్రచారాన్ని నమ్మొద్దని, అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సీఎండీ సూచించారు.

# శాసనమండలి చైర్మన్‌ను కలిసిన నమ్మి అప్పారావు యాదవ్



**విజయవాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషెన్ రాజును పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, యాదవ కళ్యాణ మండపం అధ్యక్షుడు నమ్మి అప్పారావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ మోషెన్ రాజుతో నమ్మి అప్పారావు యాదవ్ ఆత్మీయంగా భేటీ అయ్యారు. సామాజిక వర్గాల సంక్షేమం, బీసీల అభివృద్ధి, సమాజంలో వెనుకబడిన వర్గాల సమస్యలు తదితర అంశాలపై పరస్పరం చర్చించినట్లు తెలిపారు. సామాజిక న్యాయం, బీసీల అభ్యున్నతి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించినట్లు నమ్మి అప్పారావు యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీ సందర్భంగా శాసనమండలి చైర్మన్ మోషెన్ రాజును నమ్మి అప్పారావు యాదవ్ సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# మర్యాదపూర్వక కలయిక



**విస్సన్నపేట,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ వేముల పుల్లారావును తిరువూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ లీడర్ నెక్కలపు శ్రీనివాసరావు ( ఎన్టీవీ ప్రసాద్) మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కొర్లమండ గ్రామానికి చెందిన యువకుడు క్రమశిక్షణతో చదువుకొని సొంత మండలంలో బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహించడం పట్ల తనకు సంతోషంగా ఉన్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టు శాలువాతో ఆయనను సన్మానించారు.

# తిరువూరు ఐడియాస్ సేవా సంస్థలో జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలు..

- ఐడియాస్ ప్రాంగణంలో జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగినది.



**తిరువూరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** భగత్ సింగ్ కాలనీ, అశోక్ నగర్ , వడ్డెర కాలనీ, జంగాల కాలనీ, బైపాస్ రోడ్, మాలపల్లి నుండి 40 మంది వయో వృద్ధులకు,మాజీ సర్పంచ్ శ్రీమతి ఉయ్యూరి అనసూయ , సెక్రటరీ కాకుమాను హృదయమేరీ రాణి, మానవ హక్కుల సంఘం సెక్రటరీ కోటా రాధమ్మ చేతుల మీదుగా చీరల పంపిణీ జరిగినది. గవర్నమెంట్ ఇచ్చే, ఆయుష్మాన్ కార్డు ద్వారా ఐదు లక్షల ఉచిత ఆసుపత్రి చికిత్స కార్డ్ పొందాలని సంస్థ డైరెక్టర్ అవ్వారి శౌరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శౌరి, జనరల్ మేనేజర్ అంతయ్య, సెక్రెటరీ హృదయ మేరీ ,కోఆర్డినేటర్ గొల్ల మందల నాగలక్ష్మి దేవరపల్లి శ్రీను, ఉయ్యూరు అనసూయ, కోట రాధమ్మ ,కేశరీ రాజేశ్వరి 40 మంది వయోవృద్ధులు పాల్గొన్నారు.

# ముస్లిం వికలాంగ కుటుంబానికి లలితా రామకృష్ణ ఆర్థిక చేయుత



**విస్సన్నపేట,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** నవ మాసాలు మోసి కని పెంచి ప్రయోజకుని చేసి పెండ్లి చేసి ఒక కుటుంబాన్ని అందించిన వయస్సు పైబడిన తల్లితండ్రులకు ఒక ముద్ద అన్నం పెట్టడానికి కూడా లెక్కలు కట్టే కొడుకులు ఉన్న ఈ రోజులలో తనకి ఏమీ కాకపోయినా తానున్నానని భరోసా ఇస్తూ ముందుకు వెళుతున్న టిడిపి యువనేత ఉదాంతం ఇది. మరిన్ని వివరాలలోకి వెళితే టిడిపి యువ నాయకుడు లలిత సూపర్ మార్కెట్ భాగస్వామి రామకృష్ణ మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో ముస్లిం వికలాంగ కుటుంబ యజమాని అతావుల్లా సతీమణి రహీ మున్నిసా అనారోగ్య కారణంగా అల్లా ఐక్యం చెందడం జరిగింది. తదుపరి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని స్థానిక కాలనీ యువ నాయకుల ద్వారా ఐదువేల రూపాయలు అందించి తన ఉదారత చాటుకున్నారు. పురాణాలలో వందల సంవత్సరాలు తపస్సు చేస్తే దేవుళ్ళు వరాలు ఇచ్చే వారని ఏ తప్పస్సు చేయకుండా కష్టాలలో ఉన్న పేదల పాలిట వరాలిచ్చే దేవుడు మా రామకృష్ణుడని ఎన్టీఆర్ కాలనీవాసులు అనుకుంటున్నారు.

# అలనాటి నటి షావుకారు జానకి మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** అలనాటి ప్రముఖ నటి షావుకారు జానకి (94) ఆకస్మిక మరణం నాకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన షావుకారు జానకి భౌతికంగా మనకు దూరం అయినా ఆమె నటించిన పాత్రల ద్వారా చిరస్థాయిగా మన మనసుల్లో నిలిచిపోతారు. షావుకారు జానకి గారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను.

# ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు

- పీఎం రాహత్, రాహ్-వీర్ పథకాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన పోలీసులు




**మైలవరం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కిషోర్ బాబు అన్నారు.మైలవరం స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్ తో కలిసి సిఐ కిషోర్ బాబు పీఎం రాహత్, రాహ్-వీర్ పథకాలపై సర్కిల్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యం అందేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ (PM-RAHAT) మరియు ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వారికి ప్రోత్సాహం అందించే రాహ్-వీర్ (Rah-Veer) పథకాలపై ఆటో యూనియన్ల ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించడం ద్వారా వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. పీఎం రాహత్ పథకం ద్వారా అర్హత కలిగిన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా 7 రోజుల వ్యవధిలో రూ. 1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందించే విధానం ఉందని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే రాహ్-వీర్‌కు రూ.25,000 ప్రోత్సాహక బహుమతి అందించే పథకం గురించి వివరించారు. ప్రమాద సమయంలో భయపడకుండా మానవతా దృక్పథంతో స్పందించి క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. మరోవైపు మైలవరం పట్టణంలో అమలు చేస్తున్న వన్-వే ట్రాఫిక్ విధానానికి పూర్తిగా సహకరించాలని కోరారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించరాదని, నిర్దేశించిన ప్రదేశాల్లోనే ఆటోలు నిలపాలని సూచించారు. ఓవర్‌లోడ్, ఓవర్‌స్పీడ్, డ్రంకన్ డ్రైవింగ్‌కు పాల్పడరాదని స్పష్టం చేశారు.ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వారితో బాధ్యతగా, మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని సిఐ కిషోర్ బాబు,ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

# జాతీయ కరాటే పోటీలకు టైగర్ పవర్ స్కూల్ విద్యార్థులు



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** వైజాగ్‌లోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 పోటీలకు టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ అండ్ కరాటే స్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. సబ్‌జూనియర్ కుమిటే, కటాస్ విభాగాల్లో వీరు తమ ప్రతిభను చాటనున్నారు. బాలికల విభాగంలో కే. హారికా ధనలక్ష్మి, కే. మేఘన, బి. సంతోషిని, కే. శ్రీ వర్షిత, ఏ. తీక్షిక, బాలుర విభాగంలో కట్టా మనోజ్, షేక్ షఫీయుర్ రెహమాన్, బి. చోళా సత్యదేవ్, కే. లోకేష్ కుమార్, ఏ. తేజేశ్వర్ పోటీల్లో పాల్గొంటారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్ అభినందించారు. విద్యార్థుల విజయాల్లో కోచ్‌తో పాటు తల్లిదండ్రుల కృషి, ప్రోత్సాహం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న కోచ్ కట్టా సుధాకర్‌ను కూడా అభినందించారు. కానుమోలు జడ్పీ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి. సంతోషిని టోర్నమెంట్ ఫీజు నిమిత్తం రూ.3,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు సత్య ప్రసాద్ ప్రకటించారు. దీనిపై సంతోషిని తల్లి బంగారు దుర్గా భవాని కృతజ్ఞతలు తెలిపారు. తేలప్రోలు ప్రాంతంలో మార్షల్ ఆర్ట్స్‌కు ప్రోత్సాహం కల్పిస్తూ సాయంత్రం బ్యాచ్‌లను నిర్వహిస్తున్న కోచ్ కట్టా సుధాకర్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. తేలప్రోలు వాస్తవ్యులు అరసవెల్లి వెంకట దుర్గా రావు మాట్లాడుతూ తమ ప్రాంతంలో మార్షల్ ఆర్ట్స్‌ను పరిచయం చేసి విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న కోచ్‌కు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# శ్రావణ శుక్రవారం వేళ ద్వారకా నగర్ దుర్గమ్మ తల్లి సన్నిధిలో భక్తుల రద్దీ



**విస్సన్నపేట,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పవిత్ర శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని విస్సన్నపేట ద్వారకా నగర్ లో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. పలు మండలాల నలుమూలల నుంచి భక్తులు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి సన్నిధికి చేరుకోవడంతో క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి.

**విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు ..** శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల సుగంధ పుష్పాలు, బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి విశేష అభిషేకాలు, ఖడ్గమాలా పూజలు, మహానివేదన సమర్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దుర్గగుడి పాలకమండలి విస్తృత ఏర్పాట్లు చేశారు. శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన భక్తులకు ప్రసాద వితరణ నిరంతరాయంగా అందించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ దృశ్యాలను సీసీ కెమెరాలు రికార్డు చేశాయి.శ్రావణ శుక్రవారం కనకదుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులతో రహదారులు కళకళలాడాయి.

# కూటమి రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి

-టీడీపీ శ్రేణులకు గోపు సత్యనారాయణ పిలుపు.



**మచిలీపట్నం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలం క్లస్టర్--2లో నిర్వహిస్తున్న 'కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టీడీపీ కార్యకర్తలు వారధిగా నిలవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల టీడీపీ అధ్యక్షుడు గోపి నాగబాబు, కృష్ణా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు అన్నం హరి రామకృష్ణ, జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్.ఏ. బేగ్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బేతాళ స్వామి, టీడీపీ నాయకులు సూరిబాబు, గోరిపర్తి రాజబాబు, శీలం పవన్ కళ్యాణ్, బచ్చుల రామాంజనేయులు, గోరిపర్తి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో గూడూరు మండలంలో టీడీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# పెదపట్నానికి గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేరా?

- ప్రజల ఓట్లతో గెలిచిన మీరు ప్రజల్ని పట్టించుకోరా?
- మంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని కిట్టు విమర్శలు.



**మచిలీపట్నం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మచిలీపట్నం నియోజకవర్గ ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పదవిలో ఉన్న కొల్లు రవీంద్రకు ప్రజల కష్టాలు కనిపించడం లేదా? అని వైఎస్సార్‌సీపీ బందరు నియోజకవర్గ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రశ్నించారు. పెదపట్నం పంచాయతీ గ్రామాల ప్రజలు స్వచ్ఛమైన తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించి, మంత్రిగా కారులో తిరిగే అవకాశం కల్పిస్తే అదే ప్రజలకు గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు.

**మనసుంటే ప్రజల బాధలు కనిపించేవి!** పెదపట్నం గ్రామస్తుల దుస్థితిని మంత్రి కొల్లు రవీంద్ర స్వయంగా తెలుసుకోవాలని పేర్ని కిట్టు సూచించారు. " మీకు మంచి మనసుంటే, మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా చేసిన ఈ మచిలీపట్నం నియోజకవర్గ ప్రజల్లో పెదపట్నం గ్రామస్తులు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోండి. వారికి కనీసం తాగేందుకు స్వచ్ఛమైన నీరు కూడా ఇవ్వలేకపోతే మిమ్మల్ని గెలిపించిన ప్రజలకు మీరు ఇచ్చే కానుక ఇదేనా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. కనీసం తినడానికి ఆహారం లేకపోయినా, ఏదో విధంగా జీవించగలమని, కానీ తాగడానికి సురక్షితమైన మంచినీరు లేకపోతే ప్రజలు ఎలా బతకాలని కిట్టు నిలదీశారు. పెదపట్నం వాసులు తాగునీటి కోసం పడుతున్న అవస్థలను అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నీటి సమస్యపై పలుమార్లు విన్నవించినా పరిష్కారం చూపకపోవడం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

**త్రాగునీరు ఇచ్చే వరకు కదలం:** పెదపట్నం ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని పేర్ని కిట్టు స్పష్టం చేశారు. "మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు. పెదపట్నం వాసులకు స్వచ్ఛమైన మంచినీరు అందించే వరకు ఇక్కడి నుంచి కదలం విశ్రమించం" అని సవాల్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని, రాజకీయాలు పక్కనపెట్టి తక్షణమే పెదపట్నం గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రంగు మారిన నీళ్లతో పెదపట్నం వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన నాయకులు ముందుగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. పదవులు, అధికారిక హోదాలు ప్రజల సేవ కోసం ఉపయోగపడాలని, ప్రజలే ఇబ్బందులు పడుతున్న సమయంలో వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదని కిట్టు వ్యాఖ్యానించారు. పెదపట్నం తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి గ్రామస్తులకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సాదిక్ లొంగిపోవాలి

- దుష్ప్రచారం ఆపాలి
- ముస్లిం, మైనారిటీ జేఏసీ వినతి



**కాకినాడ, ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌ను బేషరతుగా లొంగిపోయి విచారణకు సహకరించాలని కాకినాడ ముస్లిం మైనార్టీ జేఏసీ విభాగం కోరింది. ఈ సంఘటనపై ముస్లిం పైన దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేయాలంటూ పేర్కొంది. నూకరాజు ఆత్మహత్య విషయంలో షేక్ సాదిక్ ఖాన్ పాత్ర పైన దానిని ముస్లిం సమాజంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారు ఇక ముగింపు పలకాలని హితవు పలికింది. శుక్రవారం ముస్లిం మైనార్టీ జేఏసీ కో-కన్వీనర్ ఎండి జవహర్ అలీ తన స్వగృహంలో ఈ ముస్లిం సమాజంపై సాదిక్ ఖాన్ అనే వ్యక్తి వస్తున్న దుష్ప్రచారంపై ఆయన ఖండించారు. నూకరాజు కుటుంబం మృతిలో ఆరోపణను ఎదుర్కొంటున్న సాదిక్ ఖాన్ లొంగిపోయి చట్టానికి సహకరించాలని సూచించారు. కొందరు వ్యక్తులు, కొన్ని ప్రసార మాధ్యమాలలో లవ్ జిహాదీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను ఆయన కొట్టి పడేశారు. ఇది వ్యక్తిగత సమస్యని ముస్లిం సమాజంకు చెందినది కాదని చెప్పారు. ముస్లిం మతాన్ని లక్ష్యంగా చేసుకొని దుష్ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. ప్రశాంతతకు పేరుగాంచిన కాకినాడలో మతసామరస్యం వెల్లివిరసాలని కోరారు. మరో ఐదు రోజుల్లో రానున్న మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాదున్నబి పండుగ సందర్భంగా ముస్లిం, హిందువులు పరస్పరం సహకరించుకోవాలని జవహర్ అలీ సూచించారు. ఈ సమావేశంలో ముస్లిం నాయకులు షేక్ ఏజాజుద్దీన్, ఎండి అస్గర్ అలీ, ఎస్డి ఇమ్రాన్, ఎండి రహమతుల్లా షరీఫ్, ఇస్మాయిల్, ఇనాముల్లా, ఇమ్రాన్ హుస్సేన్, బాషా, జాకీర్, సానాఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాల గుర్తింపు రద్దు చేయాలని,

కేంద్ర ప్రభుత్వంకు డాక్టర్ పోతుల నాగరాజు విజ్ఞప్తి.




**అనంతపురం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతూ, వారి స్వార్ధం కోసం రాజకీయం చేస్తా ప్రభుత్వాలు ఎలాంటి బాధ్యత లేని పాలన చేస్తున్నారనీ బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరి మీద ఒకరు ఆధిపత్యం కోసం, వారి అక్రమాలు, అవినీతి, రాజకీయాల కోసం నిరుద్యోగ యువత ను బలి చేస్తున్నారన్నారు. వేల కోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, వారి అవినీతి రాజకీయాలను కప్పి పుచ్చు కొనే ప్రయత్నం లో ప్రభుత్వ ఉద్యోగ నియామాకాలలో కూడా అక్రమాలు చేస్తూ రాష్ట్ర భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న రెండు ప్రాంతీయ పార్టీ లతో ప్రజలు విసుగు చెందారనీ, చివరికి పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించడం చేత కాలేదన్నారు. అందుకే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఒక్కటే డిమాండ్ చేస్తున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల పైన, కేంద్రీయ విద్యా సంస్థ లలోను, నీట్, డి.ఎస్.సి.,, గ్రూప్ 1,2,లలో జరిగిన స్పోర్ట్స్ కోట అడ్మిషన్స్ పైన, సి.బి. ఐ.చేత విచారణ జరిపి ఇక్కడ తప్పు చేసిన అధికారుల ను, ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షయించాలని కేంద్ర ప్రభుత్వంను డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలకు దొంగ సర్టిఫికెట్లు ఇస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడ సంఘాలను కూడా రద్దు చేయాలని డా.నాగరాజు విజ్ఞప్తి చేసారు.

# అక్రమ మైనింగ్ అడ్డుకున్న గ్రామ యువత



**విస్సన్నపేట,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో అర్ధరాత్రులు గ్రావెల్ సుదూర ప్రాంతాలకు తరలించి లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రిపూట రవాణా చేసే వాహనాల శబ్దాలకు గురుకుల పాఠశాల విద్యార్థునులు ఇబ్బందులు పడుతున్నారని కొండ పర్వ అంటేనే ప్రశాంతమైన వాతావరణానికి ప్రకృతి నిలయంగా విరాజిల్లే శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి (మల్లయ్య స్వామి) గట్టు మంచి పేరని అన్నారు. మా కొండల గ్రావెల్ మాకే సొంతమని అక్రమ మైనింగ్ అరికట్టాలని వారు నినాదాలు చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# వైసిపి బీసీ నేత పి ఎల్ పి కి సత్కారం



**మార్కాపురం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఏపీ స్టేట్ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ బిసి విభాగంలో ప్రధాన కార్యదర్శిగా మార్కాపురం వైసిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సహకారంతో పదవిని పొందిన పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ ను అభిమానులు, ఆత్మీయులు దుస్సాలువాతోనూ,పూలమాలతోనూ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెలుగొండ యాదవ అన్నదాన సత్రం మాజీ అధ్యక్షులు సాదం వీరయ్య యాదవ్, వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ మార్కాపురం జిల్లా నాయకులు జింకా నరసింహారావు,గంగుల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ, నమ్మకంతో అభివృద్ధి పథంలో ప్రయాణించాలి.

**పటేల్ జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభించిన మాజీ షేక్ హమీద్ పటేల్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పటేల్ జనరిక్ మెడికల్ స్టోర్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ హాజరై తన చేతుల మీదుగా మెడికల్ స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు, సరసమైన ధరలకు జనరిక్ మందులు లభించేలా మెడికల్ స్టోర్ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ప్రజల నమ్మకం,ఆదరణ పొందుతూ వ్యాపారంలో మంచి పేరు సంపాదించాలని, భవిష్యత్తులో మరిన్ని శాఖలుగా విస్తరించాలని నిర్వాహకులకు సూచించారు. మెడికల్ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొహ్మద్ అలీ, కాశీం సాహెబ్, జహీద్ భాయ్, గఫూర్ భాయ్, మొయిజ్ పటేల్, షాబీర్ సాహెబ్, తిరుపతి పటేల్, దామోదర్, సయ్యద్ సాయిద్ అహ్మద్, మొహ్మద్ అమీర్, వసీం సాహెబ్, అంజి, అజ్జు, ఫహీం, శంషు, షేక్ అస్లాం, ముక్తార్, మహబూబ్, కచ్చావా దీపక్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి డివిజన్ అధ్యక్షులుగా రాగి సత్యనారాయణ



**జూబ్లీహిల్స్, ఆగస్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)**బీజేపీ రాజీవ్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా రాగి సత్యనారాయణ నియమితులైనారు.ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు శ్రీ లంకల దీపక్ రెడ్డి ని సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, రాజీవ్ నగర్ డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నూతన డివిజన్ అధ్యక్షులు తెలిపారు. పార్టీ నాయకుల, కార్యకర్తల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్, గుడోరి శ్రీధర్, గోగికర్ రోహిత్, రాగి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.

**- శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్‌లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ, భూలక్ష్మీ అమ్మవార్ల నూతన దేవాలయ విగ్రహాలు, ధ్వజస్తంభ జీర్ణోద్ధరణ అనంతరం పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు.అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునందన్ రెడ్డి, సంజీవరెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నాగరాజు, పబ్బా మల్లేష్, ఓ.వెంకటేష్, రవి తదితరులతో పాటు భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల, ఆగస్టు 21(వార్తాప్రభ)** కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా 4వ మహాసభ తీర్మానించింది. కోరుట్లలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించిన మహాసభలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు తీర్మానాలు చేశారు.కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సభ డిమాండ్ చేసింది. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలకు నిర్ణయించాలని కోరింది. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలని, కార్మికులకు నెలకు కనీసం రూ.9 వేల పెన్షన్ అందించాలని తీర్మానించింది.అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు, ఆశా వర్కర్లను ప్రభుత్వ స్కీం వర్కర్లుగా గుర్తించాలని, పెరుగుతున్న ధరలను నియంత్రించాలని, అసంఘటిత రంగ కార్మికుల కోసం సమగ్ర చట్టంతో పాటు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది.

# ఒలింపియన్ జ్వాలా గుట్టా 'ఖేలో ఇండియా' పునరుద్ధరించిన పథకానికి మద్దతు

**- 'ఇది ఎప్పుడో రావాల్సిన గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్'**






**హైదరాబాద్, ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)** రెండుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, మాజీ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పతక విజేత జ్వాలా గుట్టా, పునరుద్ధరించిన ఖేలో ఇండియా పథకం భారత క్రీడా రంగ స్వరూపాన్నే మార్చే సామర్థ్యం కలిగి ఉందని అన్నారు. ఈ పథకం ఒక "గేమ్‌చేంజర్" అని, ఇది ఎప్పుడో రావాల్సిన కార్యక్రమమని పేర్కొన్నారు.2026--31 కాలానికి అమలు చేయనున్న ఈ పథకానికి రూ.29,054 కోట్ల కేటాయింపు చేశారు. ఇది గత కేటాయింపుతో పోలిస్తే సుమారు 8 రెట్లు అధికం. అలాగే పథకం ద్వారా సహాయం పొందే క్రీడాకారుల సంఖ్యను 10 రెట్లు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.మీడియా సమావేశంలో జ్వాలా గుట్టాతో పాటు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బెంగళూరు ప్రాంతీయ డైరెక్టర్ విష్ణు సుధాకరన్, ఢిల్లీకి చెందిన డిప్యూటీ డైరెక్టర్ ఎస్. హిమ బిందు పాల్గొన్నారు.హిమ బిందు మాట్లాడుతూ, క్రీడాకారులను గ్రాస్‌రూట్ స్థాయి నుంచి ఒలింపిక్ స్థాయి వరకు తీర్చిదిద్దే మార్గాన్ని ఈ పథకం సమగ్రంగా రూపొందించిందన్నారు. కోచ్‌ల బోర్డు ఏర్పాటు, అకాడమీ వ్యవస్థ బలోపేతం, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్ టెక్నాలజీకి నిధులు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు.

**తెలంగాణకు ప్రత్యేక ప్రయోజనాలు** తెలంగాణలో ఇప్పటికే 33 ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో మాజీ ఛాంపియన్ క్రీడాకారుల ఆధ్వర్యంలో 601 మందికి పైగా క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు.మెడ్చల్--మల్కాజ్‌గిరిలో ఒక ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనిచేస్తోంది. ఇందులో రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్, ఫెన్సింగ్ తదితర క్రీడల్లో 254 మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. వీరిలో 152 మంది పురుషులు, 102 మంది మహిళలు ఉన్నారు.రాష్ట్రంలో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, షూటింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, సైక్లింగ్, టెన్నిస్, ఫుట్‌బాల్ తదితర క్రీడలకు సంబంధించి 19 ఖేలో ఇండియా గుర్తింపు పొందిన అకాడమీలు ఉన్నాయి.మహిళల కోసం నిర్వహిస్తున్న ASMITA లీగ్‌లలో 20,921 మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణలో ఇప్పటివరకు 127 ASMITA లీగ్‌లు నిర్వహించారు.జ్వాలా గుట్టా మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారం వల్లే తాను క్రీడాకారిణిగా ఎదగగలిగానని చెప్పారు. కొత్త రూపంలో ఖేలో ఇండియా పథకం ఎంతో ఆశాజనకంగా ఉందన్నారు. గ్రాస్‌రూట్ స్థాయి అభివృద్ధి, క్రీడల్లో నిలకడపై దృష్టి పెట్టడం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లోకి పంపేందుకు మరింత భద్రతగా భావిస్తారని పేర్కొన్నారు.ఈ పథకంలో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రతిభ గుర్తింపు వ్యవస్థను ఏర్పాటు చేయడం కీలక అంశంగా ఉంది. ఇందులో ఖేలో ఇండియా ఉత్తమ విద్యాలయాలు, ఫీడర్ స్కూళ్లు, ఖేలో ఇండియా కేంద్రాలు కీలక పాత్ర పోషించనున్నాయి.

అలాగే Khelo India Athletes Emerging Khelo India Athletes పేర్లతో క్రీడాకారులను గుర్తించి అభివృద్ధి చేసే విధానం రూపొందించనున్నారు.కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం కూడా పథకంలో ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా ఈ ఏడాది చివర్లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది.పథకంలో కేంద్ర--రాష్ట్ర సహకారంతో కూడిన విధానాన్ని ప్రతిపాదించారు. ప్రతిభ అభివృద్ధి, క్రీడాకారుల కొనసాగింపు, గ్రాస్‌రూట్ నుంచి ఎలైట్ స్థాయికి మార్పు, సంస్కరణల ఆధారిత లక్ష్యాల సాధనకు అనుగుణంగా నిధుల కేటాయింపు ఉండనుంది.డాక్టర్ సోనిబాలా దేవి మాట్లాడుతూ, ఈ పథకం తెలంగాణ వంటి రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. క్రీడలను విద్యా విధానంతో అనుసంధానం చేయడం వల్ల భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు.SAI ప్రాంతీయ డైరెక్టర్ విష్ణు సుధాకరన్ మాట్లాడుతూ, ఖేలో ఇండియా పథకానికి సంబంధించిన పూర్తి కార్యాచరణ మార్గదర్శకాలు ఇంకా రూపొందుతున్నాయని తెలిపారు. గతంలో పరిమిత బడ్జెట్‌తో కొన్ని అంశాలపై మాత్రమే దృష్టి పెట్టేవారని, ప్రస్తుతం భాగస్వామ్య పక్షాలతో విస్తృత చర్చల అనంతరం రూపొందించిన ఈ పథకం అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న 'ఖేలో భారత్' లక్ష్యానికి అనుగుణంగా క్రీడలను దేశంలోని సామాన్య ప్రజల వరకు తీసుకెళ్లేందుకు ఈ పథకం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రముఖ "సామాజిక సేవకురాలు" రాగం సుజాత యాదవ్ కు ఘన నివాళులర్పించిన ప్రముఖులు













**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (వార్తాప్రభ):**తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్‌పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు రాగం సుజాత యాదవ్ దశదినకర్మ శుక్రవారం నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్స్ పార్క్ విల్లాస్‌లోని ఆమె స్వగృహంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,సామాజికవేత్తలు ,అభిమానులు ,బంధుమిత్రులు హాజరై నివాళులర్పించారు.పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,మాజీ ఎంపీ,బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ అడ్వైజర్ వి.హన్మంతరావు,మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి,మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భిక్షపతి యాదవ్, క్రాంతికిరణ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్‌గౌడ్,శేరిలింగంపల్లి బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,బి.సి.నేత భేరి రామచంద్ర యాదవ్, వర్టెక్స్ వర్మ,చందానగర్ సీఐ శ్రీధర్ తదితర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై సేవా తత్పరురాలు రాగం సుజాత యాదవ్ కు ఘన నివాళులర్పించారు హాజరయ్యారు.రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం కుటుంబ సభ్యులు,శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, కుమారులు రాగం అనిరుధ్‌యాదవ్,రాగం అభిషేక్‌యాదవ్‌లను పరామర్శించి సానుభూతి తెలిపారు.మహిళా సాధికారత, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సుజాత యాదవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఆమె మృతి కుటుంబానికే కాకుండా సమాజానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు కుటుంబ సభ్యులు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

**పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి**

**కోరుట్ల రూరల్, ఆగస్టు 21**(వార్తాప్రభ: పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి అన్నారు. మండలం జోగన్‌పల్లి గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను ఏలేటి మహిపాల్ రెడ్డి అందజేశారు

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పసుపు బొట్టు చీరలు గాజులను పంపిణీ చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మచారిణి రెడ్డి శెట్టి నాగరాణి

**తల్లి వర మహాలక్ష్మి దయతో జవహర్ నగర్ లోని ప్రజలంతా చల్లగా ఉండాలి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి శెట్టి నాగరాణి**





**జవహర్ నగర్, ఆగస్టు 21(వార్తా ప్రభ):**తల్లి వర మహాలక్ష్మిని ఎవరైతే భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారి అందరి కోరికలను తీర్చే కల్పవల్లి అని సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు సహధర్మచారిని అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మాచారిని రెడ్డి శెట్టి నాగరాణి అన్నారు. శుక్రవారం కీసర సర్కిల్ జవహర్ నగర్ జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధి లోని సంతోష్ నగర్ అంగన్వాడి స్కూల్ వద్ద శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని 100 మంది గర్భిణీ స్త్రీలకు పసుపు బొట్టు చీరలను గాజులను పంపిణీ చేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మచారిని రెడ్డి శెట్టి నాగమణి లు ఈ సందర్భంగా రెడ్డి శెట్టి నాగరాణి మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం నిర్వహించాలని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా పసుపు బొట్టు చీరలను అందజేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగే సవిత గౌడ్, మౌనిక రెడ్డి, రజిత లేక గౌడ్ వసంత రాణి, అంగన్వాడి టీచర్ బాలమణి, మౌనిక, కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం విదేశీ పర్యటనపై అనవసర రాజకీయాలు మానుకోవాలి:

**ఎన్. రామచందర్‌రావు**



**హైదరాబాద్,ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి):**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ రాజకీయ అనుమతి నిలిపివేత అంశంపై కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అన్నారు.హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు.పెట్టుబడులు, ఒప్పందాల కోసం సీఎంతో పాటు వెళ్లే అధికారుల బృందానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రులు, మంత్రుల విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చే ముందు పర్యటన అవసరం, ఆహ్వానించిన సంస్థల నేపథ్యం, పాల్గొనే ప్రతినిధుల స్థాయి, అంతర్జాతీయ ప్రోటోకాల్, దౌత్యపరమైన అంశాలు, భద్రతా ఏర్పాట్లు, ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనలు తదితర అంశాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుందని వివరించారు.2012లో యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి అసోం సీఎం తరుణ్ గొగోయ్ అమెరికా, ఇజ్రాయెల్ పర్యటనలకు, అప్పటి జార్ఖండ్ బీజేపీ సీఎం అర్జున్ ముండా థాయ్‌లాండ్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తుచేశారు.అప్పట్లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీకి అమెరికా వీసా రాకుండా కాంగ్రెస్ ఎంపీలు, నేతలు లేఖలు రాసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడొద్దని రామచందర్‌రావు సూచించారు. గతంలో రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలకు కేంద్రం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, ప్రస్తుత నిర్ణయం నిబంధనలు, విధివిధానాల ప్రకారమే తీసుకున్నదని స్పష్టం చేశారు.

## పోచమ్మ తల్లి 2వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శాంతి కోటేష్ గౌడ్.



**జవహర్ నగర్ ఆగస్టు 21:(వార్తా ప్రభ):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ డివిజన్ లో గల శ్రీరామ్ నగర్ కాలనీ లో పోచమ్మ గుడి రెండవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న మాజీ మేయర్ మరియు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శాంతి కోటేష్ గౌడ్. పూజలో హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హోమ కార్యక్రమం మరియు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# సంపాదకీయం

## టీడీపీ విత్ జనసేన : గొడవలు రాకుండా సర్దుబాటు కుదురుతుందా ?

: పొత్తు పార్టీలతో సానుకూలతలు ఎన్ని ఉంటాయో ఇబ్బందులు కూడా కొన్ని ఉంటాయి. ఒకే పార్టీలోనే విభేదాలు ఉంటున్న రోజులివి. అలాంటివి రెండు మూడు పార్టీలు కలసి పొత్తు పెట్టుకున్నప్పుడి సమస్యలు రావడం సహజం. అందున్నా రెండు ప్రాంతీయ పార్టీల మధ్య పొత్తు ఎపుడూ సవాల్ గానే ఉంటుంది. ఇద్దరి లక్ష్యాలు ఒక్కటే అయినపుడు సర్దుబాటులో కూడా పొరపాట్లు వస్తాయి. ఏపీలో టీడీపీ కూటమిలో ఇపుడు అలాంటి పరిస్థితే కనిపిస్తోంది అని అంటున్నారు. ఒక విధంగా చెప్పాలీ అంటే కూటమి పొత్తులకు అతి పెద్ద పరీక్షగా స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని అంటున్నారు. 2024 ఫార్ములా అన్నది పాతది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తేల్చేశారు. 2026 రెండో భాగంలో ఉన్నామిపుడు అన్నది ఆయన భావన. ఈ మధ్య కాలంలో జనసేన బాగా పెరిగింది అని కూడా లెక్క వేస్తున్నారు. దాంతో జనసేన తన వాటాను స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీగానే పెంచుకోవాలని అనుకుంటోంది. ఈ మేరకు కూటమిలో పెద్దన్న టీడీపీతో సరైన సర్దుబాటు కుదురుతుందని కూడా జనసేనాని పవన్ ఆశిస్తున్నారు. అందుకే ఆయన ఒక్కటే మాట అంటున్నారు. టీడీపీ బీజేపీ జనసేనలతో ఐక్యతను కాపాడుకుంటూనే జనసేన తనకు కావాల్సిన సీట్లను సాధించుకుంటుంది అన్నది. ఇక మీ పనులలో మీరు ఉండండి, పార్టీని బలోపేతం చేసుకుంటూ పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో జనసేనలో ఎన్నో ఆశలు ఉన్నాయి. మరెన్నో ఆకాంక్షలు ఉన్నాయి. అంతే కాదు జనసేనకు కూడా స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యం. సంస్థాగతంగా పార్టీ బలపడడానికి ఇది ఒక మంచి అవకాశం. ఇక్కడ బలమైన పునాది పడితే అది సార్వత్రిక ఎన్నికలకు జనసేనకు పటిష్టం అయిన పథక రచనకు వీలు కల్పిస్తుంది అని కూడా భావిస్తున్నారు. పైగా జనసేనను నమ్ముకుని ఏళ్ళుగా పనిచేస్తున్న క్యాడర్ కి సరైన న్యాయం అందించాలంటే స్థానిక ఎన్నికల్లోనే వారికి సముచితమైన స్థానం కల్పించడమే మార్గం అని కూడా ఆయన భావిస్తున్నారు అని చెబుతున్నారు. జనసేన ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాతోనే ముందుకు వస్తుందని అంటున్నారు. జనసేన ఓటు షేర్ కచ్చితంగా 15 నుంచి 20 శాతం దాకా ఉంటుందని కూడా పార్టీ వర్గాలు అంటున్నారు. ఈ లెక్కనే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీటు షేరింగ్ ఉండాలని ఆశిస్తున్నారు. మరో రెండు నెలలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు ఎటూ ఉంటాయి కాబట్టి 2024 ఎన్నికల్లో మాదిరిగా సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో విజయం సాధిస్తే 2029లో అధికారం దిశగా జనసేన గట్టిగా ఆలోచించేందుకు కూడా ఆస్కారం ఏర్పడుతుందని అధినాయకత్వం భావిస్తోంది. ఇక ఈ క్రమంలో 30 శాతం పైగా సీట్లను జనసేన కోరనుంది అని కూడా ప్రచారం సాగుతోంది. ఇక్కడ ఒక విషయం ఉంది. జనసేన అధినేత పవన్ రాజకీయ పరిణతి కలిగిన వారే. అదే సమయంలో చంద్రబాబు కూడా ఎక్కడ తగ్గాలో తెలిసిన వారే అని అంటున్నారు. అందువల్ల ఈ ఇద్దరూ కలసి కూర్చుంటే ఎలాంటి గొడవలు రాకుండా సీటు షేరింగ్ అన్నది జరిగిపోతుంది అని కూడా రెండు పార్టీలలో ఆశ ఉంది. 2024 వ్యూహం ఎటూ జనసేన ఒప్పుకోదు కాబట్టి టీడీపీ కూడా కొంత తగ్గి ఆలోచిస్తుంది అని అంటున్నారు. ఎక్కువ సీట్లు మిత్ర పక్షంగా జనసేన కోరడం సహజం. అయితే ఎక్కడ ఎక్కువ బలం ఉంది, గెలుపు అవకాశాలు ఉన్నాయన్నది ఆలోచించుకుని సీట్ షేరింగ్ జరుపుకుంటే సమస్య అన్నది ఉత్పన్నం కాదని అంటున్నారు. తమ్ముళ్లను ఒప్పించాలి : టీడీపీ విషయం చూస్తే బూత్ లెవెల్ వరకూ పాతుకుని పోయిన పార్టీ అది. ఎంతో మంది కార్యకర్తలు ఉన్నారు. కోటికి దాటిన సభ్యత్వం ఉంది. దాదాపుగా స్థానికంగా పటిష్టంగా ఉన్న పార్టీ అది. స్థానిక ఎన్నికల్లో పోటీకి టీడీపీ తమ్ముళ్ళు కూడా ఎంతగానో ఉత్సాహం చూపిస్తున్నారు. మరి వారిని సముదాయించి దారికి తేవడమే అధినాయకత్వం ముందు ఉన్న సవాల్ అని అంటున్నారు. అలా కనుక జరిగితే కథ సుఖాంతం అవుతుంది. లేకపోతే ఇబ్బందులు వస్తాయి కూటమి ఐక్యతకు కూడా అది బీటలు వార్చేసే పరిస్థితికి దారి తీస్తుంది అని అంటున్నారు. మరో వైపు కూటమికి ఉమ్మడి ప్రత్యర్థిగా వైసీపీ ఉంది. ఈ పరిణామాలు అన్నీ నిశితంగా వైసీపీ పరిశీలిస్తోంది. ఏది ఏమైనా చంద్రబాబు పవన్ కలిసి కూర్చుంటే సమస్యకు పరిష్కారం లభిస్తుంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## పశ్చిమ లో మరిన్ని పరిశ్రమలు

**యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం**
**రూ.7.50 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్**
**స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం**
**ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** భవానీపురంలో 1.5 ఎకరాల్లో నిర్మాణానికి శంకుస్థాపనభవానిపురం, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌తో పశ్చిమ నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తూ చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమిస్తాం" అని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. భవానీపురం లారీ స్టాండ్ ప్రాంతంలో 1.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.7.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, కూటమి నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో అరకు బ్రాండ్ కాఫీతో పాటు చిరుధాన్యాలు, ఇతర స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, విక్రయించేందుకు అవకాశాలు కల్పిస్తామని సుజనా చౌదరి తెలిపారు. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు మార్కెట్ లభిస్తే యువత కొత్త వ్యాపారాల వైపు అడుగులు వేసేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతోందని చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఒకేచోట అందించడం ద్వారా పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచే దిశగా మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నట్లు ఆయన గతంలోనూ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన నాయకుడు అజయ్‌వర్మ ఠాకూర్, ఎన్డీయే కూటమి నేతలు పీవీ చినసుబ్బయ్య, యేదుపాటి రామయ్య, గుడివాడ నరేంద్రరాఘవ, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, తిరుపతి అనూష, తిరుపతి సురేష్, కామదేవరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జి, డిప్యూటీ జోనల్ మేనేజర్ జ్యోతి, మేనేజర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి, బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని, ముఖ్యంగా గ్రంథాలయ సెస్ ద్వారా సమకూరే నిధులను నేరుగా జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమ చేయడం చారిత్రాత్మక నిర్ణయం ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ హృదయపూర్వకంగా స్వాగతించామని అన్నారు. అలాగే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం, ఇప్పటికే ఉన్న గ్రంథాలయాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం స్వాగతించదగిన చర్య అని అన్నారు. ఈ నిర్ణయాలతో విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, పాఠకులు ఎంతో ప్రయోజనం పొందుతారని అన్నారు. గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగా కాకుండా విద్య, విజ్ఞానం, ఉపాధి, పోటీ పరీక్షల సన్నద్ధత, డిజిటల్ విద్యకు కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలి అని అన్నారు. నిధులు సకాలంలో అందుబాటులోకి వస్తే పుస్తకాలు, కంప్యూటర్లు, డిజిటల్ వనరులు, ఫర్నిచర్, పఠన మందిరాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచే అవకాశం ఉంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గ్రంథాలయ రంగానికి కొత్త దిశ ఏర్పడుతుందని, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రంథాలయాల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన పాలకవర్గం ఆలయ అభివృద్ధికి పాటుపడాలి

**విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఆలయ అభివృద్ధికి నూతన పాలకమండలి సభ్యులు పాటుపడాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించారు.. చిట్టినగర్ లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం శుక్రవారం నిర్వహించారు.. ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైన పోతిన భేసు కంటేశ్వరుడు, పాలకమండలి సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి( సుజనా చౌదరి) , విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని ), టీడీపీ పశ్చిమ ఇన్చార్జ్ బుద్ధా వెంకన్న , ఏపీ నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా తదితరులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఆలయ నియమ నిబంధనలు పాటిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.. నగరాల కులస్తుల అభివృద్ధితో పాటు అందరి అభివృద్ధి కోసం కలిసిమెలిసి ఐక్యంగా పనిచేయాలన్నారు.. పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి రాజకీయాలకతీతంగా సేవలందిస్తున్నానని ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని ఆ తర్వాత అందరం ఒకటేనన్నారు, కులమతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా , సేవలందించడమే తన లక్ష్యమన్నారు.. ప్రతి ఒక్కరూ డిమాండ్ చేసి పనిచేయించుకోవాలని ఎమ్మెల్యే సుజనా కోరారు..

**నగరాల అభ్యున్నతికి కృషి చేస్తాం..**

**ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని).** ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ సమాజ సేవలో భాగస్వాములైన నగరాల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులని అభినందించారు.. స్వాతంత్ర సమరయోధుడు మరుపిళ్ళ చిట్టి ఆశయాలను కొనసాగిస్తామని చిట్టినగర్ సెంటర్లోని ఆయన విగ్రహాన్ని మరింత ఘనంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, నగరాల సంఘం అధ్యక్షులు బాయన బాబ్జి, బాయన వెంకట్రావు, దుర్గమ్మ గుడి, మాజీ చైర్మన్ పైలా సోమి నాయుడు , మాజీ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ,చెన్నుపాటి శ్రీనివాస్, బొమ్మసాని సుబ్బారావు, గుజ్జారీ అమర్, కరణం దివాకర్, సుకాసి కిరణ్, సుకాసి సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. అభివృద్ధికి ప్రాధాన్యత
# ప్రజా దర్బార్ లో కేశినేని శివనాథ్ (చిన్ని ) , బుద్ధా వెంకన్న




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడంతో పాటు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ , పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇద్దరు నాయకులు పాల్గొని ప్రజల నుంచి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో విజయవంతం కావడానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో జిల్లా లో మొదటి స్థానంలో ఉన్న పశ్చిమ నియోజకవర్గంని . నిరంతర శ్రమతో ప్రస్తుతం రాష్టంలో మొదటి స్థానం లోకి చేరుకుందని తెలిపారు. లి లికనకదుర్గమ్మ ఆశీస్సుల తో శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా రూ. 52 కోట్లతో అన్నప్రసాద కౌంటర్, లడ్డూ పోటు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం నియోజకవర్గానికి శుభ పరిణామం. అన్నారు కొత్త నిర్మించిన అన్నప్రసాద కేంద్రం ద్వారా గంటకు దాదాపు 10,000 మందికి ఉచితంగా భోజనం అందించేలా అత్యాధునిక వంటశాల సదుపాయాలు ఏర్పాటు చేసారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడ నగర అభివృద్ధికి మరింత వేగం తీసుకువస్తామని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సమస్యలు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి స్థానిక సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని బుద్ధా వెంకన్న గారు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరుతామని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాదు.. పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని ఇద్దరు నాయకులు స్పష్టం చేశారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ 2.0



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి )**రూ 82 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి..పశ్చిమ నియోజకవర్గంలో అమృత్ 2.0 పథకం కింద 80.82 కోట్ల రూపాయల వ్యయంతో నూతన తాగునీటి వాటర్ ట్యాంకుల నిర్మాణం మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి భూమి పూజ చేశారు.. శుక్రవారం ఎన్డీయే కూటమి నేతలతో కలసి భవానిపురం లారీ స్టాండ్ ఏరియాలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.. రక్షిత మంచినీటి కొరకు విద్యాధరపురం, హెచ్ బీ కాలనీ, ఊర్మిళ నగర్, రాజరాజేశ్వరి పేట, మరియు కేదారేశ్వరపేట ప్రాంతాల్లో ఈ ఎల్ ఎస్ ఆర్ లు, సితార, టెనర్ పేట, నైజాం గెట్, శ్రీనివాస్ మహల్ పరిధిలో జీ ఎల్ ఎస్ ఆర్ ల నిర్మాణం జరగనుంది.. దీనివలన పశ్చిమలో తాగునీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా మెరుగు పడనుంది. ఈ కార్యక్రమంలో ఏపీ ఐ ఐ సి చైర్మన్ మంతెన రామ రాజు, ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ మండలి రాజేష్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కూటమి నేతలు పీవీ చిన సుబ్బయ్య, యేదుపాటి రామయ్య, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జనసేన నాయకులు అజయ్ వర్మ ఠాకూర్, తిరుపతి అనూష, తిరుపతి సురేష్, ఎస్ఈ (ప్రాజెక్ట్స్) కె.దుష్యంత్ , ఈఈ జె.శ్రీనివాస్ గారు, డీఈఈ ఎన్. పురుషోత్తం , ఏఈ ఎమ్.జనార్దన్ మరియు మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు..

## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి..



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు.. శ్రావణ శుక్రవారం సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈ ఓ సీనా నాయక్, దుర్గా మల్లేశ్వర స్వామి పాలకమండలి చైర్మన్ బొర్రా గాంధీ,ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు.. దర్శనం,అనంతరం వారికి అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందజేశారు.. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పాలకమండలి సభ్యులు, కూటమి నేతలు పాల్గొన్నారు..

## దోమల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరం





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని నగరపాలక సంస్థ బయాలజీ సూర్యకుమార్ నాయక్ అన్నారు . కమిషనర్ ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జి గోపాల నాయక్ సూచనలతో బయాలజిస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినగర్‌లో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. నీటి నిల్వల్లో దోమల లార్వా కనిపించిన ప్రాంతాల్లో వెంటనే లార్వా నివారణ చర్యలు చేపట్టారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా ఇంటి లోపల, బయట ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేలో భాగంగా ఇళ్ల పరిసరాల్లోని చిన్నచిన్న వస్తువుల్లో కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సిబ్బంది సూచించారు. ముఖ్యంగా పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత బకెట్లు, కూలర్లు, వాటర్ బాటిళ్లు, టైర్లు తదితర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా ఖాళీ చేయాలని తెలిపారు. నగరంలో దోమల సమస్యను నివారించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు, కాలువల్లో పూడికతీత వంటి చర్యలు నిరంతరం చేపడుతున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ నీటి నిల్వలను తొలగించినప్పుడే దోమల ఉత్పత్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చుని, తద్వారా దోమల ద్వారా వ్యాపించే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ ఫోకస్



**ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ సన్నద్ధతపై దృష్టి సారించింది. ఈ నెల 25వ తేదీన, 175 నియోజకవర్గాల ఇంఛార్జ్‌లతో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక కీలక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో, స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ఇంఛార్జ్‌లకు జగన్ దిశానిర్దేశం చేస్తారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేలా పార్టీ శ్రేణులకు ఆయన సూచనలు ఇవ్వనున్నారు. ఈ సమావేశం పార్టీలో ఎన్నికల వేడిని మరింత పెంచే అవకాశం ఉంది.

## పుణ్యానికి ఫలితం

అనుభవమే చెపుతుంది
అమూల్యమైన పాఠము
అహంకారం చేస్తుంది
జీవితాల్ని నాశనము
అప్పులాంటిది పాపము
వడ్డీ తీసుకుంటుంది
నిప్పులాంటిది కోపము
నిలువునా దహిస్తుంది
పొదుపులాంటిది పుణ్యము
దైవానికి బహు ఇష్టము
అవసరంలో అండగా
ఉంటుంది ఖచ్చితంగా
అందించిన సహకారము
చేసినట్టి ఉపకారము



వ్యర్థమై పోదు పోదు
ఇచ్చును తప్పక ఫలితము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# మూలపాడులో రూ.40 లక్షలతో పశువుల ఆసుపత్రి నిర్మాణం

**సీఎస్ఆర్ నిధులతో ఆధునిక పశువుల ఆసుపత్రి ఏర్పాటు**
**శంకుస్థాపన చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**





**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో పశుపోషకులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.40 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న పశువుల ఆసుపత్రి భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, పాడి రైతులకు పశువుల వైద్యం అత్యంత కీలకమని అన్నారు. పశువులకు సకాలంలో వైద్యం అందకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో మూలపాడులో పశువుల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.సీఎస్ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.పశువులకు వైద్య పరీక్షలు, చికిత్స, అవసరమైన సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడంతో రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పశుపోషకులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు పోటెత్తిన ప్రజలు

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- ప్రతి సమస్యకు పరిష్కార మార్గం
- ఆదర్శ నియోజకవర్గంగా ఏలూరు
- అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి
- ఎమ్మెల్యే చంటి



**ఏలూరు, ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)**సమస్యల రహిత, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా ఏలూరును తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా.. మరికొన్నింటిపై సంబంధిత అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ :ప్రజల ఆరోగ్యం, ఆర్థిక భరోసాతో పాటు సొంతింటి కల సాకారం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని, పెన్షన్లు, తల్లికి వందనం వంటి పథకాలలో అర్హులందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**
**ఉద్యోగుల ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభం**





**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఉద్యోగుల ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. యునైటెడ్ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలను మూలపాడులోని ఏసీఏ స్టేడియంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుకోవడం అభినందనీయమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, స్నేహభావం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. వివిధ శాఖలు, సంస్థలకు చెందిన ఉద్యోగులు ఒకే వేదికపై కలసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా పరస్పర సంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. యునైటెడ్ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి వినూత్న కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడలకు ప్రోత్సాహం అందించే దిశగా ఈ పోటీలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ సీనియర్ నేత జంపాల సీతారామయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ), యునైటెడ్ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్**
**ఇబ్రహీంపట్నంలో జీపు జాతా ప్రారంభం**






**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రభ: ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న 118 ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిమిత్తం సీపీఐ ఆధ్వర్యంలో జీపు జాతాను ఇబ్రహీంపట్నంలో శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీటి ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. రైతులు, ప్రజలతో ముఖాముఖిలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా కొండపల్లి ఐడీఏ కాలుష్య సమస్యపై పోరాటాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామన్నారు. ఈనెల 23వ తేదీ విజయవాడలో జీపు జాతా ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, పటాపంచల జమలయ్య, సిహెచ్.కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రాజధానిగా అమరావతి

**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్యం పై ముఖ్యమంత్రి స్పందించాలి**
**వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుంజ శ్రీనివాస్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అయిన అమరావతి ప్రజల 25 సంవత్సరాల ఎక్కువ ఆయుర్దాయం లక్ష్యానికి డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ అధికారులు తూట్లు పొడుస్తున్నారని, ఎన్టిటిపిఎస్ కాలుష్యంపై వెంటనే ముఖ్యమంత్రి దృష్టి సారించారని తెలిపారు కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మరియు వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుంజ శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిపిఎస్ కాలుష్యం తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రజల ఇళ్లల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రం నేడు ప్రజలు పీల్చే గాలిలో వారి ఇళ్లల్లో తాగు నీటిలో బూడిదను కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని అన్నారు.కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం మండల పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, కరకట్ట నివాసంపై నిలబడి చూసినా ప్రజల ప్రాణాలు హరించే ఈ థర్మల్ విద్యుత్ కేంద్రం చిమ్నీల నుంచి వెలువడే బూడిద విష వాయువులు మీ కంటికి కనపడతాయన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాష్ట్ర రాజధాని అమరావతికి కేవలం ఐదు కిలోమీటర్ల విష వాయువులు వెదజల్లే థర్మల్ విద్యుత్ కేంద్రం ఉందని, దీని కాలుష్యం నివారించకపోతే అమరావతి కూడా కాలుష్యం తాకిడి తప్పదని అన్నారు.

## పీఆర్సీ బకాయిలను తక్షణమే మంజూరు చేయాలి

**: అధ్యక్షుడు డాక్టర్ సుబ్బారావు**



**తిరుపతి, ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ వైద్య కళాశాలల వైద్య అధ్యాపకులకు చెల్లించాల్సిన 7వ వేతన సంఘం (పీఆర్సీ) బకాయిలను తక్షణమే మంజూరు చేసి న్యాయం చేయాలని ఎస్.వి. వైద్య కళాశాల ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు వైద్య అధ్యాపకులు నిరసన కార్యక్రమం నిర్వహించి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.సంఘం అధ్యక్షుడు డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ 2016 నుంచి అమలు కావాల్సిన సవరించిన వేతన స్కేళ్లకు సంబంధించిన బకాయిలు ఇప్పటికీ పూర్తిగా అందకపోవడంతో వైద్య అధ్యాపకులు దాదాపు ఒక దశాబ్దంగా వేతన వ్యత్యాసాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్య విద్యార్థులకు బోధన, పీజీ విద్యార్థులకు శిక్షణ, ఆసుపత్రిలో వైద్య సేవలు, పరిశోధనలు తదితర కీలక బాధ్యతలను వైద్య అధ్యాపకులు నిరంతరం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.వైద్య అధ్యాపకుల అర్హతలు, సర్వీసు కాలానికి అనుగుణంగా వారికి రావాల్సిన వేతనాలను సకాలంలో అందించడం ప్రభుత్వ బాధ్యత అని డాక్టర్ సుబ్బారావు అన్నారు. పీఆర్సీ బకాయిల సమస్యపై ఇప్పటికే ఎస్.వి. వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు.2016 నుంచి 2026 వరకు దాదాపు పదేళ్లు గడిచినా బకాయిలు అందకపోవడం వైద్య అధ్యాపకులకు ఆర్థికంగా ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పీఆర్సీ బకాయిలను తక్షణమే మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. సమస్య పరిష్కారంతో వైద్య అధ్యాపకుల్లో విశ్వాసం పెరగడంతో పాటు వైద్య విద్య నాణ్యత, పేద రోగులకు అందించే వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.వి. వైద్య కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు, ఇతర వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు.

## సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌ను సందర్శించిన ఎస్వీసిఈ విద్యార్థులు



**తిరుపతి:ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కరకంబాడి రోడ్డులోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు శుక్రవారం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌ను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి చొరవతో, ఈసీఈ విభాగాధిపతి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు అధ్యాపకుల నేతృత్వంలో ఈ విద్యా పర్యటనను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీహరికోటలోని మొదటి, రెండో లాంచ్ ప్యాడ్‌లను సందర్శించి, రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన వివిధ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రాకెట్‌ను లాంచ్ ప్యాడ్‌కు ఎలా తీసుకువస్తారు, ప్రయోగానికి ముందు ఎలాంటి సాంకేతిక ప్రక్రియలు నిర్వహిస్తారు, ప్రయోగ సమయంలో రాకెట్ ఎలా నింగిలోకి దూసుకెళ్తుంది తదితర అంశాలను అక్కడి శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహ ప్రయోగాలు, రాకెట్ సాంకేతికతకు సంబంధించిన పలు విషయాలను శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకోవడంతో విద్యార్థుల్లో ఆసక్తి మరింత పెరిగింది.తరగతి గదుల్లో నేర్చుకున్న సాంకేతిక అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం కల్పించిన ఈ పారిశ్రామిక, విద్యా పర్యటన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్‌ల ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో పాటు పరిశ్రమలు, అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి విద్యా పర్యటనలను నిర్వహిస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది.



## వరలక్ష్మీ వ్రతం సందర్భంగా యాదవ భవన్‌లో దాల్మందిరం ప్రతిష్ఠ

**- వాసుదేవ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం**





**తిరుపతి, ఆగష్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల శ్రీవారి సన్నిధిలో వాసుదేవ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న యాదవ భవన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. యాదవ భవన్ నిర్మాణంలో భాగంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం శుభదినాన్ని పురస్కరించుకుని గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన యాదవ భవన్ కార్యాలయంలో దాల్మందిరం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి 6 గంటల మధ్య నిండు ముత్తయిదువుల చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దాల్మందిరాన్ని కార్యాలయంలో ప్రతిష్ఠించారు. గాలం ఉమాదేవి యాదవ్, వెంకట పుష్పావతి యాదవ్, ఈతమాకుల గీతారాణి యాదవ్, గంగా పుష్పలత యాదవ్, కట్టమంచి రేఖ యాదవ్, మందడి హరిత యాదవ్, నక్క అనురాధ యాదవ్ తదితరులు దాల్మందిరం ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసుదేవ యాదవ్ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, కోశాధికారి వెంకట రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు ఉల్లిపాయల మునుమేఘనాథం యాదవ్, కట్టా జయరామ్ యాదవ్, సంయుక్త కార్యదర్శి చింతాభరణ యాదవ్, కొమ్ము చెంచయ్య యాదవ్, టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంక్ అధ్యక్షుడు గంగా రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.వాసుదేవ యాదవ సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తిరుపతికి వచ్చే యాదవ సామాజిక వర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా యాదవ భవన్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో సామాజిక, సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు యాదవ భవన్ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అందరి సహకారం అవసరమని కోరారు.వరలక్ష్మీ వ్రతం శుభదినాన దాల్మందిరం ప్రతిష్ఠ చేయడం శుభప్రదమని, యాదవ భవన్ నిర్మాణం విజయవంతంగా పూర్తై సమాజానికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన నిండు ముత్తయిదువులు, సంఘం నాయకులు, సభ్యులు, శ్రేయోభిలాషులకు వాసుదేవ యాదవ్ సేవా సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల పై పోరాడాలి

**సిపిఐ నాయకులకు హాఫీజ్ ఖాద్రి విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం నుండి సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు బయలుదేరిన సిపిఐ నాయకులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ తరఫున సంఘీభావం తెలిపారు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాఫీజ్ ఖాద్రీ. ఈ సందర్భంగా ధోనేపూడి శంకర్ కు పూలమాల వేసి అభినందించారు.ప్రజల కోసం చేస్తున్న పోరాటాలు ప్రశంసనీయమన్నారు.రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాగుతున్నాయని, సామాన్య ప్రజలు నిత్యవసర సరుకులు కొనే పరిస్థితిలో లేరని వారికి వివరించారు. నిత్యవసర సరుకుల దిగివచ్చేదాకా సిపిఐ తరఫున పోరాడాలని రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు

## ఈనెల 22న గణిత విజ్ఞాన మేళ

**మంచిర్యాల, ఆగస్టు 21, (వార్తా ప్రభ ప్రతినిధి)** :జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో ఓవర్ బ్రిడ్జి సమీపంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీ సరస్వతి విద్యాపీఠం, తెలంగాణ ఆధ్వర్యంలో మంచిర్యాల విభాగ స్థాయి గణిత విజ్ఞాన మేళాను ఈ నెల 22న నిర్వహించనున్నారు. గణితం, విజ్ఞానశాస్త్రంపై విద్యార్థులలో ఆసక్తి, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు, గణిత ప్రదర్శనలు, వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు.

## తుపాన్ కాలనీలో విషాదం - యువకుడు ఆత్మహత్య...



పెనుగంచిప్రోలు - ఆగస్టు 21( వార్త ప్రభ ) పెనుగంచిప్రోలు లోని తుపాన్ కాలనీ కీ చెందిన కుమ్మరి సుధాకర్ 25 (తండ్రి: తిరుపతిరావు) శుక్రవారం వారి ఇంట్లో ఉన్న ప్యాన్ కు ఉరియేసు కొన్ని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, సుధాకర్ కు కొంతకాలం క్రితం కట్ట వారి గూడెం కు చెందిన కుమ్మరి జ్యోతి అనే మహిళతో వివాహం జరిగింది. ఇటీవల భార్య అలిగి పుట్టింటికి వెళ్లిపోవడంతో సుధాకర్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఈరోజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి మృతితో తుపాన్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డు విస్తరణలో భవనాలు, స్థలాలు కోల్పోయే వారికి త్వరితగతిన న్యాయం చేయండి

**అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టాల్సిన లింక్ రోడ్లు, రోడ్డు విస్తరణ పనులు, ఇతర అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాదాపూర్‌లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ) వెంకన్న,టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ రహదారులపై దృష్టి సారించాలని గాంధీ సూచించారు. మసీద్‌బండ, అంజయ్యనగర్ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయడంతో పాటు గంగారం చెరువు నుంచి ఎన్‌హెచ్-65 మీదుగా అపర్ణ హిల్‌పార్క్ వరకు లింక్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు, భవనాలు కోల్పోయే వారికి న్యాయం చేయాలని, టిడీఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గౌసియా కేఫ్ చౌరస్తా నుంచి కొత్తగూడ కిమ్స్ ఆసుపత్రి వరకు రోడ్డు విస్తరణ, ఎన్‌హెచ్ నుంచి శ్రీదేవి థియేటర్ రోడ్డుకు లింక్ రోడ్డు పనులు చేపట్టాలని తెలిపారు. సీసీపీ వెంకన్న సానుకూలంగా స్పందించి పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ హబిబా, టీపీఎస్ సంతోష్, ఎల్‌ఏవోలు అరుణమ్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సుబ్రహ్మణ్యం కు బిజెపి నేతల సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇబ్రహీంపట్నం సీఐ ఎ.సుబ్రహ్మణ్యంను బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి ఆధ్వర్యంలో నేతలు శుక్రవారం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సీఐకి కొండపల్లి బొమ్మను బహూకరించారు. భవిష్యత్ లో మరిన్ని సేవలు అందించి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి దాము భవాని, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు రేగళ్ల రఘునాథ రెడ్డి, జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కూనల యుగంధర్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కరుకుమల్లి సత్యవతి, మున్సిపాలిటీ కార్యదర్శి కృష్ణంరాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఆలకుంట చిట్టి, యువమోర్చా నాయకుడు గుంజ అనిల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పరమేష్ పాల్గొన్నారు.

### కరుడుగట్టిన కమ్యూనిస్టు వాది కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు నాలుగో వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన సిపిఐ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఆగస్టు 21: బూర్గంపహాడ్ (వార్తా ప్రభ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కవర్తిభవనంలో కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు నాలుగో వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వ వెంకటేశ్వర్లు లడ్డా హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి అమరజీవి సిద్ధి వెంకటేశ్వర్లు మన బూర్గంపాడు నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఈయన పాత్ర మరువలేనిదని కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పోడు భూములు భూ పోరాటాలు చేసి పేదలకు భూములు అప్పగించేవారుఎక్కువగా నిర్వహించేవారు కార్యకర్తలను పార్టీ సభ్యులను కంటికి రెప్పలా కాపాడేవారు



కార్యకర్తలకు భరోసా కల్పించేవారు ఒకప్పుడు బూర్గంపహడ్ నియోజకవర్గఎమ్మెల్యే భద్రాచలం ఎంపీ గెలిపించే దాంట్లో సిద్ధి వెంకటేశ్వర్లు కృషి ఎక్కువగా ఉండేదని ఆయన సేవలను కొనియాడారు సిద్ధి వెంకటేశ్వర్లు మన మధ్య లేకపోయినా ఆయన చేసిన పోరాటాలు ప్రజల పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు ఆయన ఆశయాల కొరకు పని చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండి సాజిద్.ఏడో వార్డు సభ్యులు గూగుల్ భీమా నాయక్ జహీర్ తదితరులు పాల్గొన్నారు

# మూలపాడులో 'ఇంటింటికీ తెలుగుదేశం'

**ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొని గ్రామంలోని ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్లు, మహిళా సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులకు చేరవేయడం 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించేది లేదు

- విధుల్లో నిర్లక్ష్యంపై ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ, హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష సమీక్ష




**జగిత్యాల, ఆగస్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అవినీతి, విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇకపై రెవెన్యూ, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు, నిర్వహిస్తానని, నిఖీల్లో తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించబోనని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి సుమారు నాలుగు గంటల పాటు విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలు, భూ రీ సర్వే, 22-ఏ కేసులు, భూ భారతి దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈరోజు సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన ఆదేశాలను ఈరోజు నుంచే కార్యాలయాల్లో అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష కేవలం మొదటి సమావేశం మాత్రమేనని, ఇకపై ఆకస్మిక తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. మరికొంత మంది అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. "అధికారులు పద్ధతి మార్చుకోవాలి.. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు" అని మంత్రి గారు హెచ్చరించారు. అధికారులు తమకు కేటాయించిన హెడ్‌క్వార్టర్లలో నివాసం ఉంటున్నారా లేదా అనే అంశంపై నివేదిక తెప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలతో అధికారులు, సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. . ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో చిన్న రెవెన్యూ సమస్యను కూడా అధికారులు గుర్తించి పరిష్కరించాలన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖపై ఉన్న అవినీతి మచ్చను చెరిపేలా అధికారులు పనిచేయాలని అన్నారు. అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలితే సస్పెన్షన్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు రూ.లక్ష డిమాండ్ చేసినట్లు మహిళ ఫిర్యాదు చేసిన ఘటనపై సంబంధిత తహసీల్దార్‌కు ఛార్జ్ మెమో జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్లకు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మిక తనిఖీలకు వస్తానని మంత్రి స్పష్టం చేశారు.

**రీ సర్వే, ఇందిరమ్మ ఇళ్లపై వేగం** భూ రీ సర్వే పనులను పెండింగ్‌లో పెట్టే అధికారులపై చర్యలు తప్పవన్నారు. లైసెన్సు సర్వేయర్లకు ప్రతి 15 రోజులకు ఎకరాకు రూ.60 చొప్పున చెల్లించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలోని ఎల్-3 సమస్యలను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని, రెండో దశ ఇళ్ల మంజూరుకు ముందు లబ్ధిదారుల అర్హతను రెండుసార్లు పరిశీలించాలని ఆదేశించారు. 22-ఏ, అసైన్డ్ భూముల కేసులను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే 24 గంటలూ పనిచేసి కేసులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం ప్రారంభం మాత్రమేనని.. ఇకపై కార్యాలయాల పనితీరు, అధికారుల విధి నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు 'రైజ్' కార్యక్రమం చుక్కానిలా నిలుస్తుంది

- శిక్షణలో పొందిన నైపుణ్యాలను ఉపాధి, స్వయం ఉపాధిగా మలుచుకోవాలి
- మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తారు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళలు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలు, అనుభవాన్ని వినూత్న ఆలోచనలతో మేళవించి వివిధ ఉత్పత్తులను తయారు చేసి, వాటిని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు 'రైజ్' కార్యక్రమం చుక్కానిలా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో నిర్వహించిన క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ మినీ ఎక్స్‌పోను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఢిల్లీ నుండి వచ్చిన ఓడిఓపి అధికారి ఇషాదీప్ సింగ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ప్రతి మహిళ తనకంటూ ఒక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుని స్వశక్తితో ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మహిళ ఆర్థికంగా బలపడినప్పుడు కుటుంబానికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడంతో పాటు, కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత జీవనశైలి అధిక ఖర్చులతో ముడిపడి ఉందని, కుటుంబ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగంలో ఏదో ఒక పనిని ఉపాధిగా లేదా వ్యాపకంగా చేపట్టి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. మహిళల కలలను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల రుణాలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు చిన్నతరహా వ్యాపారాలను



ప్రారంభించడంతో పాటు, తాము నేర్చుకున్న నైపుణ్యాలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చన్నారు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఆదాయ వనరులుగా మార్చుకుని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, రైజ్ మేనేజర్ బి. తేజస్విని, డీఆర్‌డీఏ సిబ్బంది, రైజ్ కేంద్రం సిబ్బంది, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు

# యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి

**-కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభంలో కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్ ఆగస్టు 21( వార్త ప్రభ ):** మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు,యువత కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లోని ఉర్దూ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ,జిల్లా గ్రంథాలయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం,పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను శుక్రవారం కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం,సాంకేతిక నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు చెందిన యువత,నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని విద్య,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఖలీం,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ ,అధికారులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు...



**గుడ్లవల్లేరు: ఆగస్టు 21:(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం శ్రీ అమ్మవారి కి పంచామత అభిషేకములు అనతరం సహస్రనామ కుంకుమార్చనలు సాయత్రం శ్రీ అమ్మవారికి పంచహారతులు, నక్షత్ర హారతి, పంచదీప హారతి, సింహ హారతి, నాగ హారతి, కుంభ హారతి, కర్పూర హారతి నిర్వహించబడినది. అలాగే శ్రీ అమ్మవారి దేవస్థానంలో అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు విజయవాడ వాస్తవ్యులు తాటిపిసాయి నిరంజన్, వినీల దంపతులు, కుమార్తె సితారచే అన్నప్రసదం వితరణ నిర్వహించబడినది. దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యంఇఓ రవీందర్ ను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ సేవాదళ్......



**పెనుగంచిప్రోలు - ఆగస్టు 21( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల ఎంఈఓ డి రవీందర్ తన పనితీరుతో ఎన్టీఆర్ జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డు పొందటం అభినందనీయమని ఉపాధ్యాయ సేవాదళ్ జాతీయ కన్వీనర్ డి. శ్రీను అన్నారు. మొదటినుంచి అంకితభావంతో తన మృదువైన స్వభావంతో మండలాన్ని ముందంజలో ఉంచారనిఅన్నారు. డి శ్రీను తో పాటు ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు , కే జలజలు కొనియాడారు. గురువారం నాడు పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో డి రవీందర్ ను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి అబ్దుల్ కలాం ఫౌండేషన్ తరపున కార్యక్రమాలు పెనుగంచిప్రోలు మండలంలో చేయనున్నట్లు డి. శ్రీను తెలిపారు. సంబంధించిన కరపత్రాలను డి పి ఆర్ టి యు, సేవాదళ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ముక్కా సత్యనారాయణ, వేగినేటి వెంకటరమణ, రాము మాస్టారు, జి శ్రీనివాస్, బి రాఘవరావు, స్వర్ణ భారతి, త్రివేణి, ప్రమీల, ఉష తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్- ఎస్పీ అఖిల్ మహాజన్




**అదిలాబాద్ ఆగస్టు 21( వార్త ప్రభ )** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు చేస్తూ బీహార్ రాష్ట్రంలో తలదాచుకుంటూ అతి సామాన్యులుగా జీవిస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతూ కోట్లల్లో మోసాలు చేసిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నిందితులపై దేశవ్యాప్తంగా 500 నేరాలు పాల్పడినట్లు దాదాపు 3.5 కోట్ల వరకు ప్రజల వద్ద మోసం చేసి డబ్బులను కాజేసినట్లు తెలిపారు. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే 90 సైబర్ క్రైమ్ నేరాలలో ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి పది మొబైల్ ఫోన్లను మరియు 70000 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని,నిందితులు బాధితుల వద్ద నుండి మోసం చేసి వసూలు చేసిన డబ్బులలో 8 లక్షల రూపాయలను బ్యాంకు ఖాతాలలో,స్టాక్ మార్కెట్ షేర్లలో ఇన్వెస్ట్ చేసినట్లు వాటిని జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్, గ్రూా మాట్లాడుతూ,ఆన్‌లైన్‌లో కనిపించే ఫ్రాంచైజీలు, ఉద్యోగాలు పెట్టుబడులు,లైసెన్సులు తదితర ప్రకటనలను పూర్తిగా ధృవీకరించకుండా ఎలాంటి నగదు చెల్లింపులు చేయవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ నేరగాళ్లు పంపించే లింకులు,నకిలీ వెబ్‌సైట్లు,బ్యాంకు ఖాతాలు, ఊపిఐ వివరాలను నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జైనథ్ సీఐ జి శ్రావణ్,ఎస్సైలు పీర్ సింగ్,గౌతం,గోపికృష్ణ, సిబ్బంది త్రిశూల్, రాజేష్ ,పురుషోత్తం,రవీందర్,సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి


**అదిలాబాద్ ఆగస్టు 21( వార్త ప్రభ )** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మావల మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా, ఎలాంటి ఆలస్యం లేకుండా అందాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యం రావు,ఎంపీవో నందిని,మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,ఉప సర్పంచ్ స్వప్న అడేల్లు,వార్డు సభ్యులు,కంట్రోల్ డీలర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# శుభముహూర్త వేళ.. సిరుల సిరిముచ్చల సందడి!

● వైభవంగా కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్ మనోహర్ కుమార్తె వివాహం.

● సారిక--సాయి సుధీర్‌ల వివాహ వేడుకలో ప్రముఖుల సందడి.

● నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు పిన్నమనేని, పేర్ని నాని తదితరులు.







**మచిలీపట్నం,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (కేడీసీసీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమృతలూరి శ్యామ్ మనోహర్, శివపార్వతి దంపతుల జ్యేష్ఠ కుమార్తె సారిక, సాయి సుధీర్‌ల వివాహ మహోత్సవం మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ సమీపంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాల నడుమ మంగళవాయిద్యాల మధుర స్వరాల మధ్య సారిక, సాయి సుధీర్‌లు దాంపత్య జీవితం లోకి అడుగుపెట్టిన వేళ కళ్యాణ మండపం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. విద్యుత్ దీపాల వెలుగుల్లో కల్యాణ మండపం దేదీప్యమానంగా మెరిసిపోగా, బంధుమిత్రులు, ఆత్మీయులు, ప్రముఖులు, అధికారులు, అనధికారుల రాకతో వివాహ వేదిక సందడిగా మారింది. వివాహానికి విచ్చేసిన ప్రతి అతిథిని శ్యామ్ మనోహర్ స్వయంగా దగ్గరుండి ఆత్మీయంగా పలకరిస్తూ ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆతిథ్యానికి ఏమాత్రం లోటు లేకుండా అతిథుల కోసం చక్కని ఏర్పాట్లు చేసి, కమ్మని పసందైన విందును అందించారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని) తదితర ప్రముఖులు వివాహ వేడుక కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల కేడీసీసీ బ్యాంకు మేనేజర్లు,వివిధ విభాగాల కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులను ఆశీర్వదించేందుకు తరలివచ్చిన బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో కల్యాణ మండపం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఆప్యాయతకు అద్దం పట్టిన ఆతిథ్యం ఆనందాన్ని పంచిన ఆత్మీయ పలకరింపులు, ఆశీస్సులతో నిండిన వివాహ వేడుక మధుర జ్ఞాపకంగా నిలిచింది. సారిక,సాయి సుధీర్‌ల నూతన జీవితం సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# అన్నపూర్ణ నిత్యాన్న మెగా సేవకు శ్రీకారం

అనాథలు, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు ఇంటికే రెండు పూటల భోజనం







**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పెద్దలు చెబుతుంటారు. ఈ సేవా స్ఫూర్తితో బాపులపాడు మండలం వీరవల్లికి చెందిన విద్యాదాత, వాణి విద్యానికేతన్ వ్యవస్థాపకులు, వితరణశీలి నందిగం రవికుమార్, రమా సులోచన దంపతులు బృహత్తర అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీరవల్లి గ్రామంలోని నందిగం బాలస్వామి--సీతామహాలక్ష్మి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం 'అన్నపూర్ణ నిత్యాన్న మెగా సేవ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టిన ఊరు అంపాపురం, ప్రస్తుతం నివసిస్తున్న వీరవల్లి గ్రామాల్లో ఎటువంటి ఆసరా లేని వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇంటికే క్యారేజీల ద్వారా రెండు పూటల భోజనం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టాలనే ఆలోచన వచ్చిందని నందిగం రవికుమార్ తెలిపారు. ఆ ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చి అవసరమైన వారికి నేరుగా ఇంటికి వెళ్లి భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం గురించి తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారని, త్వరలో ఒక రోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటానని చెప్పారని రవికుమార్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి తమ కుమార్తె, అల్లుడు డాక్టర్ కంఠంనేని దుర్గా అపురూప, డాక్టర్ కంఠంనేని మహేంద్రనాథ్, కుమారుడు, కోడలు నందిగం మోహన్ వంశీ, నందిగం సాయి దీప్తి తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. వీరవల్లిలోని నందిగం రవికుమార్ దంపతుల నివాసంలో గ్రామ ప్రముఖుల చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ అవసరంలో ఉన్న వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇంటికే భోజనం అందించడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, లయన్ నందమూరి మురళీకృష్ణ ప్రసాద్, గ్రామ ప్రముఖులు గుండపనేని ఉమా వరప్రసాద్, వీరవల్లి సొసైటీ చైర్మన్ కలపాల నాని, కేవీపీ కృష్ణకుమార్, ఎంపీటీసీ సభ్యులు అమృతపల్లి సూర్యనారాయణ, లయన్ లంక వెంకటేశ్వరరావు, నందమూరి సీతారామయ్య, రాయి గోపాలకృష్ణ, కోడెబోయిన బాబి, వడ్లమూడి రమేష్, వల్లూరుపల్లి ధనకోటేశ్వరరావు, వేగుంట మల్లికార్జున్, లంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 34% రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

-మండల అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు, మండల ఉపాధ్యక్షులు సూరగాని బ్రాహ్మం





**కృత్తివెన్ను,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం సామాజిక న్యాయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని కృతివెన్ను మండల టీడీపీ అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు అన్నారు. బీసీల ఆకాంక్షలను గౌరవిస్తూ 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు కూటమి ప్రభుత్వానికి కృతివెన్ను మండల టీడీపీ తరపున ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, అధికార భాగస్వాములుగా గుర్తించి అవకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. 34 శాతం రిజర్వేషన్ల అమలుతో బీసీ యువతకు, నాయకులకు స్థానిక సంస్థలు మరియు రాజకీయ రంగాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ నిర్ణయం పట్ల కృతివెన్ను మండలంలోని బీసీ సంఘాలు, ప్రజలు, టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. బీసీల ఆత్మగౌరవాన్ని మరింత పెంచే ఈ నిర్ణయం సామాజిక విప్లవానికి నాంది పలికిందని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని నాగిడి చెన్నకేశవరావు మండల పార్టీ ఉపాధ్యక్షులు సూరగాని బ్రాహ్మం పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే గళ్ళా మాధవిని అభినందించిన ఏపీజేఎఫ్ నేతలు

-జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యేకు ఏపీజేఎఫ్ కృతజ్ఞతలు



**గుంటూరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సమస్యలను ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రస్తావించి, జర్నలిస్టుల పక్షాన గళమెత్తిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఏపీజేఎఫ్) నేతలు ఆమె నివాసంలో కలిసి అభినందించారు. ఏపీజేఎఫ్ ఫౌండర్ ప్రెసిడెంట్ చెవుల కృష్ణాంజనేయులు ఆధ్వర్యంలో, ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ నేతలు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, జర్నలిస్టుల సమస్యను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించే వరకు తన వంతు కృషి చేస్తానని ఏపీజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. అమరావతి వెలగపూడిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా జీరో అవర్‌లో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న కీలక పాత్రను ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేయడం అభినందనీయమని ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ నేతలు పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు పరిమిత ఆదాయంతో కుటుంబాలను పోషిస్తూ, సొంత ఇల్లు నిర్మించుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీజేఎఫ్ నేతలు ఆమెకు వివరించారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించాలని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన హౌసింగ్ కాలనీలను ప్రస్తావిస్తూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు గృహ సౌకర్యం కల్పించేందుకు గతంలో జారీ చేసిన జి.ఓ. నెం. 67, 107లను అమలు చేయాలని ఎమ్మెల్యే కోరడం స్వాగతించదగ్గ పరిణామమని ఏపీజేఎఫ్ పేర్కొంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అర్హత కలిగిన, ముఖ్యంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ కోరింది. జర్నలిస్టుల హౌసింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ వంతు కృషి కొనసాగిస్తామని ఏపీజేఎఫ్ నేతలు తెలిపారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసిన వారిలో ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెవుల రంగారావు, ఏపీజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.డి. సూర్యనాయక్, ఎస్.డి. హలీమ్, సీహెచ్. వెంకట్రావు, చిగురుపాటి సూర్యనారాయణ, సీహెచ్. వెంకట బ్రహ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోకిపర్రులో దేదీప్యమానంగా లక్ష్మీదేవికి విశేష పూజలు...



**గుడ్లవల్లేరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** శ్రావణ మాసం రెండో శుక్రవారం పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో దేదీప్యమానంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ తదితర విశేష పూజలను శాస్త్రోక్తంగా భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఉదయం ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి పంచామృతాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు తదితర ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక అర్చనలు, నైవేద్యాలు సమర్పించారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం కావడంతో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ అభిషేకాలు పంచామృతాలతో నిర్వహించారు. కుంకుమ పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణ మాసంలో భాగంగా నాలుగో శుక్రవారం సెప్టెంబర్ 4వ తేదీన మహాక్షేత్రంలో వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు.

# వైభవంగా రెండో శ్రావణ శుక్రవారం పూజలు అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ..

● శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో విశేష అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు..






**గుడివాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పట్టణంలో రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో పూజలు వైభవంగా జరిగాయి. వరలక్ష్మీ వ్రతాలను పురస్కరించుకుని ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు. మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు పునీత్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రావి, యలవర్తి లు మాట్లాడుతూ.. శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వరలక్ష్మీ వ్రత పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తులందరికీ రెండో శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు చెప్పారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ బోడబళ్ల హరిబాబు, కమిటీ సభ్యులు కోడూరి ప్రభు, టిడిపి నాయకులు దేవాది నాగేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని భక్తులకు ఏర్పాట్లు...





**గుడ్లవల్లేరు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తతంగా ఏర్పాట్లు చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంచినీటితో పాటు అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

# తుపాన్ కాలనీలో విషాదం - యువకుడు ఆత్మహత్య...



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని తుపాన్ కాలనీ కీ చెందిన కుమ్మరి సుధాకర్ 25 (తండ్రి: తిరుపతిరావు) శుక్రవారం వారి ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరియేసు కొన్ని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, సుధాకర్ కు కొంతకాలం క్రితం కట్ట వారి గూడెం కు చెందిన కుమ్మరి జ్యోతి అనే మహిళతో వివాహం జరిగింది. ఇటీవల భార్య అలిగి పుట్టింటికి వెళ్లిపోవడంతో సుధాకర్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఈరోజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి మృతితో తుపాన్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రముఖ నటి షావుకారు జానకి మృతి పట్ల సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి



**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ప్రముఖ సీనియర్ నటి, పద్మశ్రీ 'షావుకారు' జానకి మృతి పట్ల రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు. "'షావుకారు' చిత్రంతో సినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని 'షావుకారు జానకి'గా విశేష కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారు. రాజమహేంద్రవరంలో జన్మించిన ఆమె దశాబ్దాలకు పైగా సాగిన తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో 400కు పైగా చిత్రాల్లో నటించి, వైవిధ్యమైన పాత్రలతో సహజ నటనను ప్రదర్శించి కోట్లాది మంది అభిమానులను మెప్పించారు" అని గుర్తుచేసుకున్నారు. తెలుగు చిత్రసీమలో తన అభినయంతో చెరగని ముద్ర వేసిన షావుకారు జానకి మరణం కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు..ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన సానుభూతిని తెలిపారు.

# షావుకారు జానకి ఆత్మకు శాంతి చేకూరాలి

-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** ప్రముఖ నటి షావుకారు జానకి గారు కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న నటి జానకి . తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో సుమారు 400 చిత్రాల్లో నటించారు. కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు పోషించారు. షావుకారు జానకి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# అధ్వాన్నంగా పెద ఎరుకపాడు దళిత స్మశాన వాటిక..

దారి లేక, లైట్లు లేక ఇబ్బందులు - వెంటనే బాగు చేయాలని KVPS డిమాండ్



**గుడివాడ,ఆగష్టు 21 (వార్తాప్రభ) :** పట్టణానికి ఆనుకుని ఉన్న పెద ఎరుకపాడు దళితుల స్మశాన వాటిక అధ్వాన్న పరిస్థితుల్లో ఉందని, లోపలికి వెళ్లడానికి కనీసం దారి కూడా లేకుండా పోయిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్మశాన వాటికను బాగు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద ఎరుకపాడు వాస్తవ్యులైన బలవరపు ప్రసాద్ నాయకత్వంలో KVPS బృందం స్మశాన వాటికను పరిశీలించింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గుడివాడ పట్టణానికి ఆనుకుని ఉన్న స్మశాన వాటిక పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వాటి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దళిత స్మశాన వాటికతో పాటు ఆ ప్రాంతంలో వీధి లైట్లు కూడా వెలగడం లేదని, రాత్రిపూట వెళ్లాలంటే చాలా భయంకరంగా ఉంటుందని తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని స్మశాన వాటికకు వెళ్లేందుకు రోడ్డు మార్గం వేయాలని, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, వాటికను శుభ్రం చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి. రెడ్డి, రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.

